2011 జూలై 12-19 వెల : రూ. 4/-




A Registered Telugu Christian Newspaper
R.N.I. No.: APTEL / 2004 / 13923
Being Circulated Around the World Among Telugu Christians

# క్రైస్తవ సమాజం

THE CHRISTIAN SOCIETY

సమగ్ర తెలుగు క్రైస్తవ సమాచార వార పత్రిక

ఎడిటర్ & పబ్లిషర్ : వేపూరి శ్యామ్ సుధాకర్ | పేజీలు : 12 | సంపుటి : 5 | సంచిక : 241-242

Christhava Samajam Regd. Office Address : # 11-6-26/1, Gandhinagar-2, NARSAPUR-534 275, W.G.Dt.,A.P., INDIA. Mobile: +91 99630 69484 E-mail: csamajam@gmail.com, Website: www.csamajam.com

## అస్తమించిన

## పేద, అనాధల ఆశాజ్యోతి టిల్స్లీ

**నర్సాపురం** (ప॥గో॥జిల్లా) : పేద, అనాధల ఆశాజ్యోతి,హాలెండ్ వార్ఫ్ గరల్స్ హాస్టల్ వ్యవస్థాపకురాలు, ఆరు దశాబ్దాలపాటు అలు పెరుగని సేవలందించిన దైవ సేవకురాలు కుమారి బి.జె.సి.టిల్స్లీ(83) జూలై 4వ తేది సోమవారం మధ్యాహ్నం రెండు గంటల పది నిమిషాలకు ఈ భూలోక యాత్రను ముగించుకొని పరమపదించారు. 6వ తేది బుధవారం ఉదయం 10 గంటలకు స్థానిక హాలెండ్ వార్ఫ్ హాస్టల్‌లో భూస్థాపన కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి వేలాదిగా పూర్వ విద్యార్థినులు, ఉభయగోదావరి జిల్లాల జిడియం సంఘాల ప్రముఖులు, క్రైస్తవ నాయకులు, స్వచ్ఛంద సంస్థల అధినేతలు,రాజకీయ ప్రముఖులు, విద్యావేత్తలు, వ్యాపార ప్రముఖులు, మిషనరీలు హాజరై టిల్స్లీ భౌతిక




(మిగతా 6 లో)



ఇశ్రాయేలీయులను 20 సంవత్సరాలు ఏలిన 14వ న్యాయాధిపతియు, మహాబలుడైన సంసోను (న్యాయాధి.13వ అధ్యాయం నుండి చదవండి) పుట్టిన ప్రాంతం బెత్ షెమెష్. ఈ నగర ప్రస్తుత మేయర్ హార్లే స్టార్క్ రెవ. డా॥ కోన శౌరిబాబును ఘనంగా సన్మానించారు. (వార్త పేజీ 3లో)

## మహా నాయకుని మేళ్ళు మరువలేనివి

### జూలై 8 డా॥ వై.ఎస్ రాజశేఖరరెడ్డి మృతిచెందిన రోజు



నీతిమంతుని జ్ఞాపకము చేసికొనుట ఆశీర్వాదకరమగును అంటాడు మహా జ్ఞానియైన సొలొమోను. డా॥ వై. యస్. రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా తన పాలనలో రాష్ట్ర ప్రజలకు ఎన్నో మేళ్ళు చేశారు. ముఖ్యంగా సమాజంలో నిర్లక్ష్యానికి గురయ్యే నిరుపేదలకు కూడు, గూడు, అనారోగ్య పరిస్థితులెదురైనప్పుడు ఉచిత వైద్యం అందించి పేదవాడు గుండెలపై చేయివేసుకుని ధైర్యంగా జీవించే భరోసా ఆయనే ఇచ్చాడు. ఇక క్రైస్తవులమైన మన విషయానికొస్తే స్వాతంత్ర్యం సిద్ధించాక మన సమస్యలను డా॥ రాజశేఖరరెడ్డి తీర్చినంతగా ఏ ముఖ్యమంత్రి తీర్చలేదంటే అతిశయోక్తి కాదు. క్రైస్తవులు (మిగతా భాగం 4 లో)

● 'క్రైస్తవ సమాజం' ఎఫెక్ట్

## ఏలూరు సమాధుల తోటకు మహర్దశ

### ₹15 లక్షలతో అభివృద్ధిపనులు

### పాస్టర్స్ కౌన్సిల్ చొరవతో వేగవంతమైన కార్యక్రమం

*డి. ఉదయ భాస్కర్, ప్రత్యేక ప్రతినిధి, 'క్రైస్తవ సమాజం', ఏలూరు*

పశ్చిమగోదావరి జిల్లా కేంద్రమైన ఏలూరు నగరంలోవున్న క్రైస్తవ సమాధుల తోట అభివృద్ధికి మార్గం సుగమం అయ్యింది. ఏడాది కాలంగా 'క్రైస్తవ సమాజం' వరుస వార్తా కథనాతో పతాక శీర్షికల్లో ఈ సమాధుల తోట కమిటీ వ్యవహారం, ఇన్నాళ్ళు అభివృద్ధికి నోచుకోకపోవటానికి గల కారణాలు, చనిపోయినవారి తాలూకు వ్యక్తుల వద్ద ఇబ్బడిముబ్బడిగా వసూలు చేసిన సొమ్ములు స్వాహా చేసిన వ్యక్తుల గుట్టు రట్టు చేయడంతో ప్రభుత్వ అధికారులు స్పందించి దీని వ్యవహారం కూపీ లాగారు. ఎన్నో ఏళ్ళుగా అభివృద్ధికి నోచుకోని ఈ సమాధుల తోటను లక్షలు వెచ్చించి అభివృద్ధి చేయడానికి ప్రభుత్వ యంత్రాంగం ముందుకొచ్చింది. ఇప్పటి వరకూ చెరువులా (మిగతా 5 లో...)



**ఏలూరు క్రైస్తవుల సమాధుల తోట అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న ఏలూరు కమీషనర్ వెంకటేశ్వర్లు మరియు పాస్టర్స్ కౌన్సిల్ సభ్యులు**




## ఆంగ్ల క్లిష్ట పదాలను సులువుగా నేర్చుకొనుటకు

## ది యునిక్ ఇంగ్లీష్ ఎటిమొలాజాకల్ డిక్షనరీ

ద్వితీయ ముద్రణ సిద్ధం




**ఆ**ంగ్లంలోని కఠిన పదాలను సులువుగా గుర్తుపెట్టుకోడానికి ఎంతో ఉపయోగకరమైన 'ది యునిక్ ఇంగ్లీష్ ఎటిమోలాజికల్ డిక్షనరి' ద్వితీయ ముద్రణ విడుదలై సిద్ధంగా వుంది. ఈ గ్రంథ రాజం ప్రథమ ముద్రణ 2003 మార్చిలో జరిగింది. ప్రథమ ముద్రణను పరిశీలించిన 'సెంట్రల్ యూనివర్శిటీ ఆఫ్ ఇండియన్ & ఫారిన్ లాంగ్వేజెస్' ఇంగ్లీష్ ప్రొఫెసర్(రిటైర్డ్) వి. ప్రకాశం ద్వితీయ ముద్రణకు ప్రారంభ వాక్కులు వ్రాసారు. ఇటువంటి డిక్షనరీ ప్రపంచంలోనే ప్రప్రథమమైనదంటూ ఆయన పేర్కొన్నారు. ఈ డిక్షనరీకి ఇప్పటికే సుమారు 200యూనివర్శిటీల లైబ్రరీలలో చోటుదక్కింది. ఆంగ్ల పదాల ఉత్పత్తిని విశ్లేషించి, పదాల్లో ఇమిడివున్న బహుపదార్థాలను ఈ డిక్షనరీ ద్వారా మనకు తెలియజేయడమే కాకుండా ఎం తటి కఠిన పదాన్నైనా సునాయాసంగా గుర్తుపెట్టుకునేందుకు అనువుగా తయారుచేశారు. ఈ ద్వితీయ ముద్రణలో కొన్ని హీబ్రూ పదాలకు కూడా ఈ విధంగా అర్థాలు తెలియజేస్తూ అదనంగా కొన్ని పేజీలు పెంచారు. విద్యార్థులకు, పెద్దలకు, దైవసేవకులకు ఎంతో ఉపయోగపడే ఈ డిక్షనరీ కావలసిన వారు సంప్రదించండి.

**బి.థియోడోర్, ఎం.ఏ., బి.యిడి., థియో పబ్లికేషన్స్, దర్గారోడ్,**
**నర్సాపురం-534 275, ప॥గో॥జిల్లా. ఫోన్: 08814-276998 సెల్: 99491 34831**

## ఇంటర్ బోర్డు కార్యదర్శిగా

## ఐఏఎస్ అధికారి వాణీప్రసాద్




ఏడాదిన్నర పాటు పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్‌గా తనదైన శైలిలో పరిపాలన నందించి జిల్లా ప్రజల హృదయాల్లో శాస్వత స్థానాన్ని సంపాదించుకున్న ఐఏఎస్ అధికారి (మిగతా 5 లో)

## స్కాలర్‌షిప్ దరఖాస్తులకు జూలై31 గడువు

### మైనారిటీ విద్యార్థుల ఉన్నత చదువులకు కేంద్ర ప్రభుత్వ స్కాలర్‌షిప్

కనీస మార్కులు 50 శాతం

వార్షికాదాయం 2.5 లక్షలు

(పూర్తి వివరాలు 10లో)






# కళ్యాణ వేదిక

Marriage is honourable in all Heb. 13:4

## వధువు కావలెను

| వరుని వివరములకు : (9290623270, 08814-220827) | వధువు నుండి ఆశిస్తున్న అర్హతలు : |
|---|---|
| వయస్సు : 23 | వయస్సు : 18+ |
| ఎత్తు : 5'.10" | ఎత్తు : 5'.4"+ |
| రంగు : చామన చాయ | రంగు : -- |
| విద్య : M.B.A., MLM., PGDCA | విద్య : -- |
| ఉద్యోగం : Working in Aditya Contructions | ఉద్యోగం : -- |
| కులము : పద్మశాలీ (క్రిస్టియన్) | కులము : Any Converted Christian |

| వరుని వివరములకు : (8125561363) | వధువు నుండి ఆశిస్తున్న అర్హతలు : |
|---|---|
| వయస్సు : 27 | వయస్సు : 21+ |
| ఎత్తు : 5'.3" | ఎత్తు : 5'.0"+ |
| రంగు : ఎరుపు | రంగు : -- |
| విద్య : M.Sc., M.A., B.Ed., | విద్య : Any Degree |
| ఉద్యోగం : Lecturer in Pvt. PG College | ఉద్యోగం : Any Pvt./Govt. Job |
| కులము : క్రిస్టియన్ (మాదిగ) | కులము : క్రిస్టియన్ (మాదిగ) |

| వరుని వివరములకు : (9959220019) | వధువు నుండి ఆశిస్తున్న అర్హతలు : |
|---|---|
| వయస్సు : 25 | వయస్సు : 22 |
| ఎత్తు : 5'.7" | ఎత్తు : 5'.2"+ |
| రంగు : ఎరుపు | రంగు : ఎరుపు |
| విద్య : M.B.A., | విద్య : Any Degree |
| ఉద్యోగం : Own Ministry, Hyderabad | ఉద్యోగం : -- |
| కులము : క్రిస్టియన్ | కులము : క్రిస్టయన్ (కుల ప్రసక్తి లేదు) |

| వరుని వివరములకు : (08978787789,09963747999) | వధువు నుండి ఆశిస్తున్న అర్హతలు : |
|---|---|
| వయస్సు : 33 | వయస్సు : 30+ |
| ఎత్తు : 5'.6" | ఎత్తు : 5'.4"-5'.5" |
| రంగు : Fair | రంగు : Fair |
| విద్య : DME, BE-Mech | విద్య : Equilent or MBA / B.Sc,B.Ed., |
| ఉద్యోగం : Manager in Private Limited | ఉద్యోగం : Suitable |
| కులము : Coverted Christian (Born Again) | కులము : Coverted Christian (Born Again)- Kshatrya, Kammas, Patnaikas, Brahmin ect. |

| వరుని వివరములకు : (9393988586) | వధువు నుండి ఆశిస్తున్న అర్హతలు : |
|---|---|
| వయస్సు : 30 | వయస్సు : 23+ |
| ఎత్తు : 5'.8" | ఎత్తు : 5'.2"+ |
| రంగు : ఎరుపు | రంగు : ఎరుపు |
| విద్య : M.Sc., (Computers) | విద్య : M.Sc., (Comp.)/M.C.A/B.Tech |
| ఉద్యోగం : Software Engeneer, working in Vietnam | ఉద్యోగం : -- |
| కులము : బి.సి(సి) మాల | కులము : క్రిస్టియన్ (మాల) |

| వరుని వివరములకు : (9849401080) | వధువు నుండి ఆశిస్తున్న అర్హతలు : |
|---|---|
| వయస్సు : 26 | వయస్సు : 22/23 |
| ఎత్తు : 5'.6" | ఎత్తు : 5'.1"+ |
| రంగు : Fair | రంగు : Fair |
| విద్య : M.B.A | విద్య : B.A/B.Com/B.Sc |
| ఉద్యోగం : Director, Educational Institutions | ఉద్యోగం : -- |
| కులము : క్రిస్టియన్ (మాల) | కులము : క్రిస్టియన్ (మాల) |

| వరుని వివరములకు : (9440255161) | వధువు నుండి ఆశిస్తున్న అర్హతలు : |
|---|---|
| వయస్సు : 43 | వయస్సు : 35+ |
| ఎత్తు : 5'.4" | ఎత్తు : 5'.0"+ |
| రంగు : చామన చాయ | రంగు : -- |
| విద్య : DME | విద్య : B.A/B.Com/B.Sc |
| ఉద్యోగం : పాస్టర్ | ఉద్యోగం : సేవకు సహకారి |
| కులము : క్రిస్టియన్ (మాల) | కులము : క్రిస్టియన్ (మాల) |

## వరుడు కావలెను

| వధువు వివరములకు : (9704158507, 040 27630068) | వరుని నుండి ఆశిస్తున్న అర్హతలు : |
|---|---|
| వయస్సు : 28 | వయస్సు : 29+ |
| ఎత్తు : 5'.4" | ఎత్తు : 5'.4"+ |
| రంగు : ఫెయిర్ | రంగు : -- |
| విద్య : BHMS | విద్య : MBBS |
| ఉద్యోగం : Private Practice | ఉద్యోగం : సేవాదృక్పథం కలిగిన వైద్యులైవుండాలి |
| కులము : క్రిస్టియన్ | కులము : క్రిస్టియన్ |

| వధువు వివరములకు : (9030707127) | వరుని నుండి ఆశిస్తున్న అర్హతలు : |
|---|---|
| వయస్సు : 30 | వయస్సు : 30+ |
| ఎత్తు : 5'.2" | ఎత్తు : 5'.2"+ |
| రంగు : చామన చాయ | రంగు : -- |
| విద్య : -- | విద్య : -- |
| ఉద్యోగం : working as Staff Nurse (Govt.) | ఉద్యోగం : ప్రైవేట్/గవర్నమెంట్ |
| కులము : బి.సి (సి) ఆదియాంధ్ర క్రిస్టియన్ (మాదిగ) | కులము : బి.సి(సి) ఆదియాంధ్ర క్రిస్టియన్(మాదిగ) |

| వధువు వివరములకు : (9866912897) | వరుని నుండి ఆశిస్తున్న అర్హతలు : |
|---|---|
| వయస్సు : 20 | వయస్సు : 25+ |
| ఎత్తు : 5'.0" | ఎత్తు : 5'.1"+ |
| రంగు : తెలుపు | రంగు : తెలుపు |
| విద్య : Inter 2nd Year | విద్య : Any Graduation |
| ఉద్యోగం : -- | ఉద్యోగం : జాబ్/బిజినెస్ |
| కులము : కైకాబత్తుల(క్రిస్టియన్) | కులము : కైకాబత్తుల(క్రిస్టియన్)/ఓ.సి |

మీ పిల్లల వివరాలు పై విధంగా 'క్రైస్తవ సమాజం' కు తెలియజేయండి.
మీరు పత్రిక చందాదారులైయుండి, రూ.50/- ప్రచురణ ఖర్చుల నిమిత్తం పంపించండి.
సులువైన మార్గంలో మంచి సమాచారం అందుకోండి.

అడ్రస్ : కళ్యాణవేదిక, C/O. 'క్రైస్తవ సమాజం', 11-6-26/1,
గాంధీనగర్-2, నర్సాపురం-534 275, ప॥గో॥జిల్లా. సెల్ : 9963069484

**● గూడు కోసం పోరాటం**

- ఆరు పదుల వయస్సులోనైనా ఆ పేద సేవకునికి సొంతగూడు దొరికేనా?
- కాళ్లరిగేలా ఆఫీసుల చుట్టూ తిరిగినా పట్టించుకోని అధికారులు
- అన్ని అర్హతలూ ఉన్నా అంగుళం స్థలం కూడా ఇవ్వని అధికారులు
- అదే ప్రాంతంలోని పాతబట్టలమ్ముకునే గుజరాతోళ్లకు ఇళ్లు కేటాయింపు
- వాళ్లు చేసుకున్న పుణ్యమేంటి? మేము చేసుకున్న పాపమేంటి?

# సొంత గూడు ఇవ్వకపోతే ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధం

## అధికారులకు నిరుపేద దైవజనుడు రత్నంఫ్రాన్సిస్ అల్టిమేటం

**విజయవాడ**(కృష్ణా జిల్లా) : అతని పేరు రత్నం ఫ్రాన్సిస్. క్రైస్తవ పత్రికల్లో ఎక్కువగా వ్యాసాలు వ్రాస్తూ, 'జీసస్ పవర్ ఆఫ్ ప్రేయర్' అనే ప్రార్ధన మందిరాన్ని (చర్చికాదు) నిర్వహిస్తూ అనేకుల క్షేమం కోసం ప్రార్ధిస్తుంటాడు. ఆరు పదుల వయస్సు మీదపడిపోయింది. బతుకంతా అద్దె ఇళ్ళలో గడిచిపోయింది. కనీసం వృద్ధాప్యాన్నైనా సొంత గూటిలో గడపాలనేది అతని జీవితంలో కలగా మాత్రమే మిగిలిపోయింది. ప్రభుత్వ స్కీములు, ఇళ్ళు, స్థలాలు కేటాయిస్తామనే వాగ్ధానాలు అతని పాలిట నీటిమీద రాతలయ్యాయి. ఎండనక వాననక ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ తిరిగినా పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. రాసిచ్చిన అర్జీలన్నీ బుట్టదఖలయ్యాయి. గవర్నమెంటోళ్ళిచ్చిన రశీదులు మాత్రం చేతిలో మిగిలాయి. వాటిని చూసుకుంటూ ఎంతకాలం గడిపినా ఫలితం కనించకపోగా నిరాశ, నిస్పృహలు నిలువునా పేరుకుపోతున్నాయి. ఈ విషయాన్ని స్థానిక క్రైస్తవ నాయకులు, ఎఐసిసి రాష్ట్ర నాయకుల దృష్టికి కూడా ఆయన తీసుకెళ్ళారు. 'క్రైస్తవ సమాజం' కూడా వార్తా కథనాన్ని ప్రచురించింది. దాంతో క్రైస్తవ పెద్దలు లిఖితపూర్వకంగా సంబంధిత ప్రభుత్వ అధికార్లకు లేఖలు వ్రాసారు. అయినా ఫలితం లేకపోవడంతో రత్నం ఫ్రాన్సిస్ ప్రాణత్యాగానికి సిద్ధమయ్యారు. తన ప్రాణాన్ని త్యాగం చేసైనా తన కుటుంబానికి ఒక సొంత గూటిని సాధించాలన్న నిర్ణయానికి వచ్చారు. ఈ నెలాఖరులోగా ప్రభుత్వ అధికారులు స్పందించి తన న్యాయమైన డిమాండ్‌ను తీర్చకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేపడతానని పత్రికల ద్వారా అధికారులకు అల్టిమేటం ఇచ్చారు.

రత్నం ఫ్రాన్సిస్ అద్దెకు నివసించే వించిపేట ఇస్మాయిల్ వీధిలో చుట్టు ప్రక్కల అద్దె ఇళ్ళలో కాపురముండే పాతబట్టల వ్యాపారం చేసే గుజరాతోళ్ళకు ఎందరికో జక్కంపూడిలో జేఎన్నెన్‌యుఆరెమ్ ఇళ్ళు (బ్లాక్ నెం.131,132,133) మంజూరు చేసినట్లు తెలిసింది. ఈ విషయంలో వాళ్ళు చేసుకున్న పుణ్యమేమిటి? రత్నం ఫ్రాన్సిస్ చేసుకున్న పాపమేమిటో? అర్థం కావడంలేదు.

ఈ వార్తా కథనాన్ని చదువుతున్న క్రైస్తవ విశ్వాసులు, నాయకులు రత్నం ఫ్రాన్సిస్ చేసే పోరాటానికి మద్దతు ప్రకటించి ఆయనకు సొంత గూడు వచ్చే వరకు సహకరిద్దాం. మన ఐక్యతను చాటుకుందాం.




# సంపాదకీయం

వేపూరి శామ్ సుధాకర్

## ది లాస్ట్ మిషనరీ వుయ్ లాస్ట్...

కళ్ల ముందే నీరు ప్రవహిస్తోంది. కానీ మన ప్రాంతమంతా కరవు కాటకాలతో మలమల మాడిపోతోంది. కోటాను కోట్ల టీయంసిల నీరు వృధాగా కడలి గర్భంలో కలిసిపోతోంది. అందరిలాగా అతడూ చూస్తూ కూర్చోలేదు. ఎలాగైనా ఆ నీటిని ఒడిసి పట్టాలనుకున్నాడు. ఆ జలాన్ని సద్వినియోగపరిస్తే లక్షలాది బతుకుల్ని కరవు రక్కసి బారి నుండి కాపాడవచ్చనే సత్సంకల్పంతో ముందుకు కదిలాడు. దోసిలితో చూరిన కారే వర్ష బిందువులు ఒడిసిపట్టినంత తేలికైన పని కాదది. ఓ నిండు జీవితం సకల సౌఖ్యాలను త్యజించి త్యాగంచేస్తే గాని సాధ్యమయ్యే పనికాదు. అలాంటి త్యాగానికి సిద్ధపడ్డాడు పరాయి దేశస్థుడైన ఆర్థర్ కాటన్. చేసేది తన స్వంత దేశానికి కాదని తెలుసు, తన పని వల్ల లబ్ధిపొందేది పరాయి ప్రజలని బాగా తెలుసు. తాను చేపట్టే పనిలో తన జీవితమంతా కరిగిపోతుందనీ తెలుసు. అయినా తనలోని త్యాగం, తనలోని ప్రేమ మాత్రం తనది కాదని తనను రక్షించుకున్న త్యాగమూర్తి క్రీస్తుదని తెలుసు. అందుకే అది అతనికి సాధ్యమయ్యింది. ఒకప్పుడు కరవు కాటకాతో కటకటలాడిన డెల్టా ప్రాంతం నేడు ప్రజల కడుపులను నింపే పంటలతో కళకళలాడుతోందంటే అది కేవలం సర్ చలవేనని అన్నం తినే ప్రతి వ్యక్తికీ తెలుసు. 18వ శతాబ్ధంలో ఆయన నిర్మించిన ఆనకట్టలు నేటికీ మన ముందు సజీవ సాక్ష్యాలుగా నిలిచాయి.

ఇలా ఆర్థర్ కాటన్ తన ఇంజనీరింగ్ ప్రతిభనంతటినీ కనుపరచి ఇక్కడ భూమిని సస్యశ్యామలం చేస్తే మరెందరో మిషనరీలు తమ కుటుంబాలను, తమ ఆస్తిపాస్తులను, తమ దేశాలను విడిచిపెట్టి మన దేశానికి, మన ప్రాంతాలకు వచ్చి ఎన్నో శ్రమలు పడి క్రీస్తు ప్రేమను పంచారు. క్రియారూపక సువార్తను ప్రకటించారు. కూడు, గూడు లేక స్వదేశంలోని వారెవరూ ఆదుకోక కటిక దరిద్రం అనుభవించిన అనేకులను అక్కున చేర్చుకున్నారు. ఆదుకున్నారు. వారి జీవితాల్లో అలుముకున్న శారీరక దారిద్ర్యంతోబాటు, అనేక మూఢ నమ్మకాలు, ఆచారాలతో మురికి కూపాల్లాంటి వారి ఆధ్యాత్మిక జీవన విధానాన్ని కూడా మహిమకరంగా మార్చారు. వైద్య శాస్త్రం అంతగా అభివృద్ధి చెందని ఆ రోజుల్లో లెప్రసీ, క్షయ వంటి వ్యాధులు అంటు రోగాలుగాను అత్యంత ప్రమాదకరమైనవిగాను భావించి ప్రజలు, చివరికి రక్త సంబంధులు సహితం ఆ వ్యాధి సోకిన వారి ఛాయలకు కూడా వెళ్ళడానికి భయబడే దినాల్లో క్రీస్తు ప్రభుని పిలుపునందుకుని వచ్చిన మిషనరీలెందరో ఈగలు ముసురుతూ, కుళ్ళి కంపు కొడుతూవున్న రోగుల పుళ్ళను తమ సున్నితమైన చేతులతో కడిగారు, శుభ్రపరిచారు. స్వస్థపరిచారు. అంతమాత్రమే కాదు వారితో సహజీవనం చేసారు. వారూ మనుషులేనని, వారి కోసం కూడా క్రీస్తు సిలువలో ప్రాణం పెట్టాడని సమాజానికి చేతలతో చాటిచెప్పారు. సంపన్నులకు మాత్రమే వైద్యం అందుబాట్లో ఉండే దినాల్లో ఆసుపత్రులు స్థాపించడమే కకాకుండా అనేక మంది వైద్యులు తమ దేశాలను, తమ ప్రజలను విడిచిపెట్టి ఇక్కడే ఉండి వైద్య సేవలందించారు.

హాస్టళ్ళు స్థాపించి కుల మత ప్రాంతాలకతీతంగా ఎందరో పేద అనాథల పిల్లలకు, ముఖ్యంగా ఆడపిల్లలకు భద్రత, వసతి, వస్త్రాలు, ఆహారం, ఆరోగ్యం, విద్య తదితర ప్రాథమిక అవసరాలు తీర్చి వారిని సమాజంలో ఉన్నతమైన వ్యక్తులుగా తీర్చి దిద్దారు. ఇలా ఎందరో మిషనరీలు తమ జీవతాలను మన ప్రజల కోసం అంకితమిచ్చారు. 1799 చర్చ్ మిషనరీ సొసైటీ స్థాపించబడిన నాటి నుండి ప్రపంచం దేశాలలోని ఆంగ్లికన్ సహవాసంతో కలసి ప్రొటెస్టెంట్ క్రైస్తవ మిషనరీలంతా ప్రపంచ దేశాలకు దేవుని పిలుపు మేరకు వెళ్ళి ఎంతో అమూల్యమైన సేవలందించారు. క్రీస్తు ప్రేమను ప్రపంచానికి క్రియల ద్వారా చాటారు. కష్టాలను సహించారు. రోగాలను భరించారు. జీవితాలను ధారపోసారు. తమ పరుగును తుదముట్టించి దేవుని పిలుపునందుకుని వెళ్ళిపోయారు. కొందరు నిండు వృద్ధాప్యాన్ని తమ దేశంలో గడుపుతున్నారు. అలా ఈ డెల్టా ప్రాంతాల్లో సేవలందించిన మిషనరీల్లో చిట్టచివరి మిషనరీ కుమారి బి.జె.సి. టిల్స్లీ. ఆమె తన జీవితాన్ని పేద, అనాథ పిలల్ల అభ్యున్నతికి అంకితం చేసింది. జీవితాంతం వారి సేవలోనే తరించింది. ఎందరో అభాగ్యులను భాగ్యవంతులగా తీర్చి దిద్దింది. నిజ దేవుడెవరో తెలియక మూఢ భక్తిలో సాగిపోతూ నిత్య నాశనానికి జోగుతున్న మరెందరికో క్రీస్తు రక్షణ మార్గాన్ని చూపించింది. తన పరుగును తుద ముట్టించి క్రీస్తు పిలుపందుకొని నిత్య విశ్రాంతిలో ప్రవేశించింది.

ఇలా మిషనరీలెందరో మనకు నిస్వార్థ సేవలందించి మాదిరిగా నిలిచారు. ఇక మనకు ఉన్న చిట్టచివరి మిషనరీని కూడా మనం కోల్పోయాం. కాని, వారి ఆదర్శ జీవితాలు మాత్రం మన మధ్య సజీవంగా నిలిచే ఉన్నాయి. వేలాది, లక్షలాది గుండెల్లో సాక్ష్యమిస్తూనే ఉన్నాయి. అయితే అవి వారితోనే అంతం కారాదు. వారి సేవలందుకొని అభివృద్ధిని సాధించిన మనం, ఆధ్యాత్మికంగా వెలిగించబడిన మనం వారి వలే ఇతరులకు మన సేవలందించి వారు నడచిన బాటలో కొంతనా సాగిపోదాం. సమాజానికి క్రీస్తును క్రియల ద్వారా ప్రకటిద్దాం.

దైవాశీస్సులు.

# భూదిగంతాలు

అంతర్జాతీయ వార్తలు

## మహా బలాఢ్యుడైన సంసోను జన్మ స్థలంలో

## డా॥ శౌరిబాబుకు ఇజ్రాయిల్‌లో ఘన సన్మానం

**ఇజ్రాయిల్** : సంసోను తల్లిని దేవదూత దర్శించిన ప్రాంతం. మహా బలాఢ్యుడైన సంసోను జన్మించిన ప్రదేశం. ఇదే ప్రాంతం నుండి ఇశ్రాయేలీయులైన దేవుని జనాంగాన్ని 20 ఏళ్ళపాటు 14వ న్యాయాధిపతిగా సంసోను పరిపాలించాడు. ఈ ప్రదేశానికి ఎదురుగా ఉన్న ఒక చిన్న కొండపైన సంసోను కొదమ సింహాన్ని చంపాడు. ఇశ్రాయేలీయులకు బద్ధ శత్రువులైన ఫిలిష్తీయులతో పోరాడింది ఇక్కడి నుండే.

బేత్ షెమెష్ అనే ఈ ప్రాంత మేయర్ హార్లే స్టార్క్ బిబిలికల్ స్టడీ టూర్‌పై ఇజ్రాయిల్ వెళ్లిన డా॥ కోన శౌరిబాబును ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ఇజ్రాయిల్ గవర్నమెంటు ఇంటర్నేషనల్ డైరెక్టర్ మోషే ఇవాన్ జాహవ్ మాట్లాడుతూ డా॥ శౌరిబాబు ఇజ్రాయిల్ దేశం కొరకు చూపే ఉత్సాహం, బాధ్యత ఎనలేనివని, ఇజ్రాయిల్ లోని బైబిలు ప్రదేశాలన్నిటిపై గొప్ప పట్టును, జ్ఞానాన్ని సముపార్జించారని కొనియాడారు.

బేత్ షెమెష్ మేయర్ హార్లే స్టార్క్ డా॥ శౌరి బాబుతో బిబిలికల్ స్టడీ టూర్ కొరకు వెళ్ళిన బృందమంతటినీ 'బెత్ షెమెష్ మ్యూజియం'కు ఆహ్వానించి అక్కడ వారికి సోవనీర్‌లు బహుకరించి సత్కరించారు.

## మేధావులారా, పెద్దలారా! ఏఐసీసీ కి పూర్వ వైభవం తెండి!!

2011 జూన్ 05-12 'క్రైస్తవ సమాజం' సంచిక పతాక శీర్షికన ప్రచురించబడిన 'రాష్ట్రంలో నిలువునా చీలిన ఏఐసీసీ' వార్తపై మీ అభిప్రాయం చెప్పమని పేరు చెప్పడానికి ఇష్టపడని కృష్ణా జిల్లా ఏఐసీసీ నాయకుడు తన స్వదస్తూరితో మా విజయవాడ ప్రతినిధి రత్నం ఫ్రాన్సిస్‌కు ఇచ్చిన జవాబు...

ఆలిండియా క్రిస్టియన్ కౌన్సిల్ (ఎఐసిసి) ని మంచి అభిప్రాయాలతో ప్రారంభించారు. నీ దిక్కున్న వారికి చెప్పుకో అని ఎవరైనా అంటే నేనున్నానంటూ క్రైస్తవుల పక్షంగా దిక్కై నిలిచింది ఏఐసీసీ. దేశ స్థాయిలో, రాష్ట్రాలకు, జిల్లాలకు, మండలాలకు, గ్రామాలకు, పల్లె పల్లెకు చేరింది. నా వెనుక వెన్నెముకలా ఏఐసీసీ ఉంది అనే భరోసాగా కలుగుతున్న తరుణంలో కొందరు స్వార్థపరులు వచ్చే డబ్బు ఆశించి, క్రైస్తవ సేవను మరచి, విడిచి తల్లి బిడ్డను కని నడి రోడ్డున వదిలేసినట్లు వదిలి, నిమ్మకు నీరెత్తినట్లు ఊరుకున్నారు. వారికి క్రైస్తవ సమస్యలు పట్టక, ప్రాంతీయ తత్త్వంతో వారి వారి స్థితిగతులను కాపాడుకొంటూ ఏఐసీసీని నడి సముద్రంలో బ్రద్దలైన టైటానిక్ షిప్‌లా చేసారు. ఇలా బద్దలైన ఏఐసీసీ షిప్‌లోని ఓ చెక్కను పట్టుకొని అసలు ఏఐసీసీ మేమంటే మేమని ప్రజలను నమ్మబలక చూశారు. నేటి ప్రజలు(సేవకులు) చాలా తెలివైనవారు. ఎవరు ఏం చెప్పినా విని, చాటున నవ్వుకున్నారు. ఏఐసీసీ చీలిపోగానే అదే అదనుగా అదే పేరు కలిసొచ్చేలాగా చాలా సంస్థలు పుట్టుకొచ్చిన మాట వాస్తవమే. అయితే ప్రజలు వాటిని ఆశ్రయించడానికి సుముఖంగా లేరు. తల్లిలా ఆదరించిన ఏఐసీసీ స్థానంలో ఎంత మంది చవతితల్లి ప్రేమను చూపాలనుకున్నా వేరే పేర్లనీ(వేరే బ్యానర్‌లను) ఇష్టపడడం లేదనేది బహిరంగంగా ఒప్పుకోవలసిన సత్యం. ఏఐసీసీని దళారులు, మోసగాళ్ళు, స్వార్థపరులు ఏఐసీసీ రంగు వేసుకొని మేమే అసలు (ఓల్డ్) ఏఐసీసీ అని బయటికి రహస్యంగా రాబోతున్నారు. ఇప్పటి వరకు వారేమయ్యారని, వారి వలననే కదా ఏఐసీసీ కి ఇలాంటి గతి పట్టిందని సమాజం ప్రశ్నిస్తోంది. వారేమని సమాధానం చెపుతారు. ఏ ముఖం పెట్టుకుని ఏఐసీసీ అని చెపుతారు? ఇప్పటికైనా ఏఐసీసీని మోసగాళ్ళ చేతిలోనుండి రక్షించి పూర్వ వైభవం సమకూర్చాలని క్రైస్తవులు, క్రైస్తవ నాయకులు దేశ, రాష్ట్ర నాయకులను, మేధావులను కోరుతున్నారు. ఏఐసీసీ నవ్వులపాలు కాకుండా ప్రభుత్వానికి, క్రైస్తవ ప్రజలకు మధ్యవర్తిత్వం వహించే సంస్థగావుండాలని క్రైస్తవ ప్రజలు ప్రార్థిస్తున్నారు, ఆశిస్తున్నారు.

*'క్రైస్తవ సమాజం' వెబ్‌సైట్ ను ప్రపంచంలో ఏఏ ప్రాంతాలలో ఎంత శాతం మంది చదువుతున్నారో తెలిపే గణాంకాలివి. 'స్టాటస్ కౌంటర్' వారిచ్చిన సమాచారం యదాతథం ఈ క్రింది విధంగావుంది.*

| | | | |
|---|---|---|---|
| 16.80% | Hyderabad | Andhra Pradesh | India |
| 11.00% | Tadpatri | Andhra Pradesh | India |
| 8.80% | Dubai | Dubai | United Arab Emirates |
| 7.20% | Abu Dhabi | Abu Dhabi | United Arab Emirates |
| 7.20% | Bangalore | Karnataka | India |
| 6.20% | Rajamahendri | Andhra Pradesh | India |
| 6.00% | Pune | Maharashtra | India |
| 4.20% | Anjar | Gujarat | India |
| 3.40% | Secunderabad | Andhra Pradesh | India |
| 3.20% | Jiddah | Makkah | Saudi Arabia |
| 3.00% | Kuwait | Al Kuwayt | Kuwait |
| 3.00% | Visakhapatnam | Andhra Pradesh | India |
| 2.60% | | | India |
| 2.60% | Eluru | Andhra Pradesh | India |
| 2.40% | Lansing | Michigan | United States |
| 2.00% | Potsdam | New York | United States |
| 2.00% | Riyadh | Ar Riyad | Saudi Arabia |
| 1.80% | Collierville | Tennessee | United States |
| 1.80% | Bridgeview | Illinois | United States |
| 1.60% | Vijayawada | Andhra Pradesh | India |
| 1.00% | Hartford | Michigan | United States |
| 1.00% | Moscow | Moscow City | Russian Federation |
| 0.60% | | | Russian Federation |
| 0.40% | | | Saudi Arabia |
| 0.20% | Camp Hill | | Pennsylvania US |

# ఏఐసీసీ చీలికల సమస్య త్వరలోనే సర్దుకుంటుంది

## డా॥ శ్యాంపాల్ ఆశాభావం

**హైదరాబాద్** : 'పోయిన ఏడాది ఐక్య క్రిస్మస్‌లకి క్రైస్తవులు నన్ను ఆహ్వానించారు. కాని ఎన్నో వర్గాలుగా ఏర్పడి ఎవరి వర్గం క్రిస్మస్ వారు చేసుకోవడం బాధ కలిగించింది. ఐక్యంగా ఉండాల్సిన క్రైస్తవులు ఇన్ని వర్గాలుగా విడిపోవడం ఎంతో విచారకరం'. ఈ మాటలన్నది ఎవరో కాదు మన రాష్ట్ర ముఖ్యమంత్రి కిరణ్ కుమార్‌రెడ్డి. కొద్ది రోజుల క్రితం ఆయనను కలిసిన 'ఆలిండియా క్రిస్టియన్ కౌన్సిల్'(ఏఐసిసి) మాజీ సెక్రటరీ జనరల్ డా॥ శ్యాంపాల్ మరి కొందరు క్రైస్తవ ముఖ్య నాయకులతో అన్న మాటలవి. రాష్ట్ర క్రైస్తవుల సమస్యలపై చర్చించేందుకు జూలై ఒకటిన జూబ్లీ హాల్‌లో ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌ను కలిసిన క్రైస్తవ నాయకులనుద్దేశించి ఆయన, క్రైస్తవులంతా ఐక్యంగా ఉంటే ఎన్నో సాధించుకోవచ్చన్నారు. ఐక్యత కొరవడినందు వల్ల తలొకరు తలొక మాట, తలొక బాట అన్నట్లుగా ఉంటే పనులు జరగవని, క్రైస్తవులంతా ఏకతాటిపైకి వస్తే వారి కొరకు ఏదైనా చేయడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారని శ్యాంపాల్ అన్నారు. కొన్ని కారణాల వల్ల తాను ఒయం బాధ్యతల నుండి కొద్ది రోజుల క్రితమే వైదొలిగానని, ఇప్పుడు పూర్తి సమయం రాష్ట్ర క్రైస్తవుల సమస్యల కొరకు కేటాయిస్తానని ఆయన 'క్రైస్తవ సమాజం'తో అన్నారు. క్రైస్తవ సమాజంలోని అన్ని వర్గాలను కలుపుకొంటూ, అన్ని వర్గాలకు సమాన ప్రాతినిధ్యాన్నిస్తూ క్రైస్తవుల సమస్యలపై ఉద్యమించాల్సిన తరుణమిదేనని, దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితాలో చేర్చే సమయం ఎంతో దూరంలో లేదని, ఈ సమయంలో క్రైస్తవులంతా సంఘాలకు, డినామినేషన్లకు, వర్గాలకు అతీతంగా ఐక్యమై పోరాడితేనే అది సాధ్యమౌతుందన్నారు. ఇంకా అనేక నగరాల్లో, పట్టణాల్లో క్రైస్తవుల సమాధుల స్థలాల విషయంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్ళామని, త్వరలోనే ఈ సమస్యకు పరిష్కారం దొరుకుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. క్రైస్తవులు ఏ రాజకీయ పార్టీకీ కొమ్ముకాయరాదని, క్రైస్తవులకు ఏ పార్టీ అండగా నిలిచి వారి సమస్యలను పరిష్కరిస్తుందో ఆ పార్టీని బలపరచాలన్నారు. క్రైస్తవులు ఏ పార్టీలో ఉన్నా వారి ఎదుగుదలకు సమిష్టి సహకారమందించాలన్నారు. క్రీస్తు ప్రభువు చెప్పినట్లు వెలుగు వలే, ఉప్పు వలే మన ప్రభావాన్ని సమాజంలో ప్రసరింపచేయాలన్నారు.


డా॥ శ్యాం పాల్

ఆలిండియా క్రిస్టియన్ కౌన్సిల్‌లో ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పడిన చీలికలను 'క్రైస్తవ సమాజం' పత్రిక శీర్షికలో ప్రచురించిన విషయాన్ని ప్రస్తావించగా, చీలికలున్న మాట వాస్తవమేనని, అయితే ఈ చీలికలకు తెలుగువారి ఎదుగుదలను ఓర్చలేని కొందరు తెలుగేతర ఏఐసిసి అగ్ర నాయకులే కారణమని, చీలిక వర్గాలతో చర్చలు జరిపి త్వరలోనే అందరినీ ఒకే తాటిపైకి తెచ్చే ప్రయత్నాలు తాము చేస్తున్నట్లు శ్యాంపాల్ తెలిపారు.

# దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా న్యాయ సమ్మతమే

## దళితులపై అత్యాచారాలకు పాల్పడితే కఠిన చర్యలు

**ముఖ్యమంత్రి కిరణ్ కుమార్‌రెడ్డి**

రాష్ట్రంలో దళిత క్రైస్తవులే కాకుండా బడుగు బలహీన వర్గాల్లో ఏ ఒక్కరిపైనైనా దాడులు, అత్యాచారాలకు పాల్పడేవారిని కఠినంగా శిక్షిస్తామని, ఈ విషయంలో రాజీపడే ప్రశ్నే లేదని ముఖ్యమంత్రి ఎన్. కిరణ్ కుమార్‌రెడ్డి అన్నారు. 746, 747 జీవోలను ప్రత్యేక పరిస్థితులలో జారీ చేశామని, వీటిని దుర్వినియోగానికి ఎవరైనా పాల్పడితే ఉపేక్షించబోమని ముఖ్యమంత్రి హెచ్చరించారు. దురదృష్టం కొలదీ రాష్ట్రంలో అక్కడక్కడా దాడులు జరుగుతున్నాయనీ దాడులు జరగకుండా అరికడతామని హామీ ఇచ్చారు. దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించే డిమాండ్ న్యాయపరమైనదని, ఈ అంశంపై 2009లో అసెంబ్లీ, శాసన మండలిలోను తీర్మానం చేశామనీ, 2010లో కేబినెట్ సమావేశంలో కూడా తీర్మానం చేశామన్నారు. జూలై 1వ తేదిన జూబ్లీ హాల్‌లో జాతీయ దళిత క్రైస్తవుల మండలి ఆధ్వర్యంలో దళిత క్రైస్తవుల సమస్యలపై సదస్సు జరిగింది. ఈ సదస్సులో ముఖ్య అతిధులుగా ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ గులాంనబీ ఆజాద్, ఎంపీ ఆస్కార్ ఫెర్నాండజ్, రాజ్యసభ సభ్యుడు జేడీ శీలంలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి దళిత క్రైస్తవులనుద్దేశించి ప్రసంగించారు. క్రైస్తవులు, ముస్లింలు, ఇతర వర్గాలవారు ఎదుర్కొంటున్న స్మశాన వాటిక స్థల సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుందని, స్మశానాలకోసం ప్రభుత్వ స్థలాలు మంజూరు చేస్తామని, లేని పక్షంలో ప్రైవేటు భూములు కొనుగోలు చేసి కేటాయిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితాలో చేర్చండి : మంత్రి కన్నా

దళిత క్రైస్తవులను షెడ్యూల్ కేస్ట్(ఎస్సీ) జాబితాలో చేర్చాలని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ఆస్కార్ ఫెర్నాండెజ్‌ను కోరినట్టు రాష్ట్రమంత్రి కన్నా లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ మేరకు ఆస్కార్ ఫెర్నాండెజ్‌ను లేక్‌వ్యూ అతిధి గృహంలో కన్నాతో పాటు మాజీ సిఎం నేదురుమల్లి జనార్ధన రెడ్డి, పీసీసీ ఛీఫ్ బొత్స సత్యన్నారాయణ, పీసీసీ మాజీ అధ్యక్షుడు డి.శ్రీనివాస్, వరంగల్ ఎంపీ రాజయ్య, శాసన సభ్యులు జేసీ దివాకర్ రెడ్డి, మాజీ మేయర్ ఫిరోజ్ బేగం తదితర్లు కలుసుకున్నారు. ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ తమ ప్రతిపాదనకు ఆస్కార్ సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు. ఈ విషయమై ఏమి చెయ్యాలో ఢిల్లీ వెళ్ళిన తర్వాత పార్టీ అధినాయకులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారన్నారు. దళిత క్రిస్టియన్‌లను ఎస్సీ జాబితాలో చేర్చితే వారెప్పుడూ కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటారన్నారు.


**ప్రాంతీయ ప్రతినిధులు కావలెను**

ఆయా జిల్లాల్లో, మండలాల్లో పనిచేయుటకు ప్రతినిధులు కావాలి. కనీస విద్యార్హత డిగ్రీ ఉండి ప్రాంతీయ క్రైస్తవ సమస్యలపై, సేవా వ్యవహారాలపై సమగ్ర అవగాహన కలిగి ఏవిధమైన శాఖా బేధాలు, విభేదాలు లేకుండా అందరితో ఐక్యంగా ఉంటూ ఎప్పటికప్పుడు తమ ప్రాంతాలలో జరిగిన సంఘటనలను, సమగ్ర సమాచారాన్ని 'క్రైస్తవ సమాజం' కు వ్రాసి పంపగల సామర్థ్యం, రచనాశక్తి గలవారు వెంటనే సంప్రదించండి.

సెల్ : 99630 69484


# క్రైస్తవులపై జరుగుతున్న దాడులను తక్షణమే ఆపాలి

## జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించిన ఏఐసీసీ మరియు ఏపీ పాస్టర్స్ ఫెలోషిప్ నాయకులు

*డి. ఉదయ భాస్కర్, ప్రత్యేక ప్రతినిధి, 'క్రైస్తవ సమాజం', ఏలూరు*

**ఏలూరు** (ప॥గో॥జిల్లా) : జిల్లాలో క్రైస్తవులకు రక్షణ లేకుండా పోతోందని 'క్రైస్తవ సంఘాలపైన, విశ్వాసులపైన జరుగుతున్న దాడులను తక్షణమే ఆపాలని, క్రైస్తవులకు మతస్వేచ్ఛను కల్పించాలని కోరుతూ ఏపీ పాస్టర్స్ ఫెలోషిప్, ఆలిండియా క్రిస్టియన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో సేవకులు క్రైస్తవ సంఘాల ప్రతినిధులు ఇటీవల పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ డా॥ జి.వాణీ మోహన్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ దాడులను ఆపకపోతే రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేపడతామన్నారు.


జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న క్రైస్తవ నాయకులు మేడిద జాన్సన్, బిషప్ యం.జక్రీవన్, రెవ. జోహాన్నన్ ప్రేమ్‌కుమార్ తదితరులు

గత నెల 27వ తేది సోమవారం ఏలూరు ఫైర్ స్టేషన్ సెంటర్‌లో క్రైస్తవ నాయకులు ధర్నా చేశారు. అనంతరం కలెక్టరేట్ వరకు ప్రదర్శనగా వెళ్ళి వినతి పత్రం సమర్పించారు. ఆలిండియా క్రిస్టియన్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షుడు బిషప్ జక్రీవన్, జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ మేడిద జాన్సన్, ఉపాధ్యక్షుడు రెవ. ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ శాంతి కాముకులైన క్రైస్తవులను దూషించడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నుండి అధిక సంఖ్యలో సేవకులు పాల్గొన్నారు. ఇటీవల కాళ్ళ మండలం ఏలూరుపాడులో సంఘకాపరిపైన, సభ్యులపైన మతవిద్వేషకులు కొందరు దాడులు చేసిన విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళారు.

# మహా నాయకుని మేళ్ళు మరువలేనివి

*(మొదటి పేజీ తరువాయి)* మైనారిటీలన్న మాటే చాలా మంది క్రైస్తవులకు తెలియదు. ఇక వారికి మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్‌లో వాటా ఉంటుందని అసలే తెలియదు. తెలిసినవారెవరైనా ఉంటే వారికి ఆ సంస్థలో సమాధానం చెప్పేవారే ఉండేవారు కాదు. కాని, ఈ సమస్యను మన నాయకులు ఆయన దృష్టికి తెచ్చిన కొద్ది రోజుల్లోనే క్రైస్తవులకు మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్‌లో ప్రత్యేక విభాగాన్ని ఏర్పరచారు. దాంతో ఎందరో పేద క్రైస్తవులు ఈ సంస్థ ద్వారా నేడు లబ్దిపొందుతున్నారు. అంతమాత్రమే కాకుండా దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదాపై చరిత్రలో మొట్టమొదటి సారిగా శాసన సభలో బిల్లు ప్రవేశపెట్టించి దాని ఏకగ్రీవ ఆమోదానికి కృషిచేసిన మహా నాయకుడు డా॥ వైఎస్. ఆయనే ఉండివుంటే ఈపాటికి అది పార్లమెంటులో కూడా ఒకే అయ్యేదని క్రైస్తవులు బాధపడుతుంటారు. క్రీస్తును ఎరిగిన బిడ్డగా కష్టాల్లో ఉన్న ప్రజలపట్ల ఆయన చూపిన ప్రేమ అనేకులకు క్రీస్తును చూపించింది. తన క్రియల ద్వారా క్రీస్తును లోకానికి ప్రకటించిన డా॥ వైయస్ఆర్‌ను జ్ఞాపకం చేసుకోవడం మనకు ఆశీర్వాదకరం.


హెర్మోన్ లివింగ్‌వాటర్ మినిస్ట్రీస్ - కాళీపట్నం నిర్వహించు

**హెర్మోన్ బైబిల్ కాలేజ్**



**2011-2012 సంవత్సరమునకు అడ్మిషన్లు జరుగుచున్నవి**

ప్రత్యేకతలు :

- ట్రైనింగ్ పూర్తయిన అనంతరం విలువైన సర్టిఫికెట్‌తోబాటు స్త్రీలకు ఉచితముగా టైలరింగ్ మిషన్, పురుషులకు సేవా పరిచర్య నిమిత్తం సైకిల్ ఇవ్వబడును.
- కోర్సు కాలంలో హెర్మోన్ చర్చెస్‌లో అనుభవజ్ఞులైన దైవసేవకులచే ప్రాక్టికల్ ట్రైనింగ్ ఇవ్వబడును.
- విజయవంతంగా కోర్సు పూర్తిచేసినవారికి 'హెర్మోన్ లివింగ్‌వాటర్ మినిస్ట్రీస్' పరిచర్యలలో అవకాశం కల్పించబడును.
- స్త్రీ, పురుషులకు వేరువేరు హాస్టల్ వసతి కలదు.
- ఉచిత భోజన సదుపాయములు ఇవ్వబడును.
- ప్రతి నెల స్టైఫండ్ రూ.250/- ఇవ్వబడును.
- కోర్సు కాలంలో స్త్రీలకు టైలరింగ్ నేర్పబడును.
- పురుషులకు సంగీత వాయిద్యములు నేర్పబడును.

**1 సం॥ము డిప్లొమా కోర్సు :** డిప్లొమా ఇన్ థియోలజి (డి.టిహెచ్)

ఆగష్టు నెల నుండి క్లాసులు ప్రారంభం

**విద్యార్హత :** 10వ తరగతి పాస్/ఫెయిల్ మరియు ఆపైన చదివినవారు.

వివరములకు :

**రెవ. జోసెఫ్‌రాజు కామానపల్లి** B.Sc., B.Th., B.D

ఫౌండర్ & ఛైర్మన్, 'హెర్మోన్ లివింగ్‌వాటర్ మినిస్ట్రీస్'

సరిపల్లి (పోస్ట్) - 534 275

నర్సాపురం మండలం, ప॥గో॥జిల్లా, ఆంధ్రప్రదేశ్. సెల్ : 9959668947

# ఏలూరు సమాధుల తోటకు మహర్ధశ

**(1వ పేజీ తరువాయి)** ఉన్న సమాధుల తోటను కొంత మేర మెరక చేసారు. ఇదిలావుండగా ఎవరైనా చనిపోతే సమాధి చెయ్యటానికి సమాధుల తోట వద్ద క్రైస్తవులు పడే ప్రయాసను 'సిటీ పాస్టర్స్ కౌన్సిల్' వారు పదే పదే ప్రభుత్వ అధికారుల వద్దకు వెళ్ళి వివరించి మరికొంత గ్రాంటును విడుదల చేయించమని కోరగా ఏలూరు ఎంపీ కావూరి సాంబశివరావు సైతం తన ఎంపీ నిధి నుండి 3 లక్షల రూపాయిలు నిధులు విడుదల చేశారు.

## సమాధుల తోటకు మరికొంత స్థలం అదనంగా కేటాయింపు

నగరం చివర క్రైస్తవుల సమాధుల తోట ఉంది. దానిలో సగం స్థలం కేథలిక్కులకు, మిగతా సగం నాన్ కేథలిక్కులకు కేటాయించబడింది. కేథలిక్స్ వైపు ఖాళీ వున్నా నాన్ క్యాథలిక్ స్థలం మాత్రం సమాధులతో నిండిపోయి సమాధిపై మరో సమాధి చేసే పరిస్థితి ఏర్పడింది. ఇది గమనించిన ఉన్నతాధికారులు ఈ సమాధులతోట ప్రక్కనే మరో స్థలాన్ని కేటాయించారు. అయితే దానిలో సమాధి చేసుకోడానికి వీలులేకుండా నీటితో నిండిపోయి అధ్వాన్నంగా ఉంది. దానిని సరిచేయాలని పాత కమిటీ వారికి గాని, నూతనంగా ఏర్పడిన అడ్హాక్ కమిటీ వారికి గాని ఆలోచన రాకపోవడం దురదృష్టకరం. ఎవరైనా చనిపోతే నీళ్ళు తోడించి అక్కడే సమాధి చేస్తున్నారు తప్ప అధికారుల దృష్టికి ఎవ్వరూ తీసుకుపోలేదు. పోనీ చనిపోయినవారి తాలూకు వ్యక్తుల నుండి వసూలు చేసిన సొమ్ములతోనైనా అభివృద్ధిచేద్దామనే ఆలోచన ఎవరికీ లేదు. ఈ దశలో 'క్రైస్తవ సమాజం' పత్రిక స్పందించి విశ్వాసుల పక్షాన నిలబడి ఎవరు గుర్తించినా గుర్తించక పోయినా ధైర్యంగా నిలిచింది. కమిటీ అని చెప్పుకుంటూ అడ్డదారిన అమాయక విశ్వాసుల వద్ద నుండి సొమ్ములు వసూలు చేసి జేబులు నింపుకున్న వారి వారి విశ్వరూపాలను బట్టబయలు చేసి, వారి వారి కార్యకలాపాలపై నిఘా వేసి ఎప్పటికప్పుడు వారు చేస్తున్న పనికిమాలిన పనులను అక్షర రూపంలో పాఠకుల ముందుంచింది.

దీనితో ప్రభుత్వ అధికారులు దీనిపై దృష్టి సారించి విచారణ నిర్వహించగా ఎన్నో నిజాలు వెలుగు చూసాయి. దానితో గుర్తింపు లేని కమిటీలో కొందరు రాజీనామా చేశారు. మరి కొందరు అప్పటికప్పుడు మరో కమిటీని ఏర్పాటు చేసి వసూళ్ళపై దృష్టి పెట్టారే తప్ప అంగుళం కూడా అభివృద్ధిచేయలేదు. దీనితో 'సిటీ పాస్టర్స్ కౌన్సిల్' సభ్యులు స్పందించి విశ్వాసుల పక్షంగా అధికారులతో పలుమార్లు చర్చించి అభివృద్ధికి బాటలు వేసిన తీరు నగరంలోని క్రైస్తవులందరిని ఆకర్షించింది. నీటితో నిండివుండే సమాధుల తోటను మట్టితో నింపటానికి కార్పోరేషన్ అధికారులు అంచనాలు, ప్రతిపాదనలు చేయటంలో తలమునకలై ఉన్నారు.

అయితే కొత్త కమిటీ ఏర్పడ్డాక ఎన్ని సాధారణ సమావేశాలు నిర్వహించారు. ఇప్పటి వరకు ఎంత సొమ్ము వసూలయ్యింది. ఆ డబ్బు ఎవరు ఎప్పుడు ఎక్కడ తీసుకున్నారు. వచ్చిన సొమ్ములు బ్యాంక్‌లో జమ అవుతున్నాయా? అనే ఇత్యాది ప్రశ్నలకు కాలమే జవాబు చెప్పాలి. ఏదేమైనా ఇలాంటి కౌన్సిల్స్ ప్రతి ప్రాంతంలోను ఏర్పడి మన సమాధుల తోటలను పరిరక్షించుకోకపోతే భవిష్యత్తులో మన విశ్వాస ప్రకారం అంత్యక్రియలు జరుపుకునే వీలుండదన్నది పచ్చి వాస్తవం. అందుకే ఆయా ప్రాంతాల పెద్దలు ఈ సమస్య తీవ్రతను గుర్తించి అందుకు అనుగుణమైన చర్యలు చేపట్టాలని 'క్రైస్తవ సమాజం' కోరుకుంటోంది.

# అభివృద్ధి పథంలో దక్షిణ ఇండియా సంఘాలు

## ఫలితాలనిచ్చిన చైల్డ్ ఫోకస్ కమ్యూనిటి డెవలప్‌మెంట్ కార్యక్రమాలు

### 'క్రైస్తవ సమాజం'తో సిఎస్ఐ బిషప్ డాక్టర్ గోవాడ

*డి. ఉదయభాస్కర్, ప్రత్యేక ప్రతినిధి, 'క్రైస్తవ సమాజం'*

**ద**క్షిణ ఇండియా సంఘాలు(సిఎస్ఐ) ద్వారా విశాఖపట్నంతో సహా చుట్టూ ఉన్న 18 గ్రామాల్లో అనాథలైన బాలబాలికల సంక్షేమం, విద్యాభ్యాసం నిమిత్తం 'చైల్డ్ ఫోకస్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్స్' నిర్వహించబడుతున్నాయని సిఎస్ఐ బిషప్ మోస్ట్ రైట్ రెవరెండ్ డాక్టర్ గోవాడ దైవాశీర్వాదం చెప్పారు. సిఎస్ఐ సంఘాలు విస్తరించబడ్డాయని, తమ సంఘం ద్వారా రాష్ట్రమంతటా ఎంతో ఘనమైన పరిచర్య జరుగుతోందని గోవాడ అన్నారు. 'ప్రపంచ ప్రార్థనా దినం' సందర్భంగా ఇటీవల ఏలూరు విచ్చేసిన బిషప్ కొంతసేపు 'క్రైస్తవ సమాజం' ప్రతినిధితో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కంటే గడచిన ఈ మూడు నాలుగు సంవత్సరాల్లో సిఎస్ఐ సంఘాలు బహుగా విస్తరించబడ్డాయన్నారు. 'అరకు ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్' అనే కార్యక్రమం ద్వారా సుమారు 80 సంఘాలు అనగా పాడేరు, విశాఖ తదితర ప్రాంతాల్లో ఈ సంఘాలు చేర్చబడ్డాయన్నారు. అలాగే లింగపాలెం మండలం ధర్మాజీగూడెం గ్రామాల్లో స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణంలో ఉందన్నారు. ఇటీవల సిఎస్ఐలో జరిగిన సేవకుల బదిలీలను గూర్చి ప్రస్థావించగా ప్రతిసారి జరిగే సాధారణ బదిలీలే ఇప్పుడూ జరిగాయని బదులిచ్చారు. ఈ బదిలీల విషయంలో ఒక్కరిద్దరికి బాధ కలిగినా అది తాత్కాలికమే అన్నారు. డయాసిస్‌లో ఇలాంటి మార్పులు అనివార్యమేనని, ఇలాంటి మార్పులు చేయటం మూలంగా సేవకులు కొత్త విషయాలు తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు.


బిషప్ డాక్టర్ గోవాడ

భవిష్యత్తులో డయాసిస్‌ని విభజిస్తారా అనే ప్రశ్నకు బిషప్ బదులిస్తూ ఏమో విభజించబడవచ్చు, లేకుంటే లేదు అని సమాధానమిచ్చారు. ఎందుకంటే సంఘాలు విస్తరించబడ్డాయి, పరిచర్య పెరిగింది, తద్వారా బాధ్యతలు కూడా పెరుగుతాయి, అయినప్పటికీ భవిష్యత్తులో జరిగేది ఎలా చెప్పగలమన్నారు.

ఈ ఏడాది సిఎస్ఐ సంఘం చేపట్టబోయే కార్యక్రమాల గూర్చి వివరణ అడగ్గా...ముఖ్యంగా పిల్లలకు ఎర్లీ ఎడ్యుకేషన్ అందించే దిశగా కార్యక్రమాల రూపకల్పన చేసామన్నారు. 45 సంఘాల్లో ఇలాంటి కార్యక్రమాలు జరుగుతున్నాయని చెప్పారు. సెల్ఫ్ సపోర్ట్ సిస్టమ్‌లో ఈ కేంద్రాలు పనిచేస్తున్నాయన్నారు. ఎంతోమంది వేదాంత విద్యను అభ్యసించిన అనుభవనీయులైన సేవకులు తమ సంఘాల్లో ఉన్నారని పాత రక్తం పోయి ఎప్పటికప్పుడు కొత్త రక్తం వస్తుందన్నారు.

బిషప్‌గా అన్ని వర్గాల ప్రజల మన్ననలను పొంది, దేశ విదేశాల్లో బలంగా దేవుని సేవలో వాడబడుతున్న డాక్టర్ గోవాడ దైవాశీర్వాదం కొరకు పాఠకులెల్లరు ప్రార్థించగలరని కోరుచున్నాము.

# ఇంటర్ బోర్డు కార్యదర్శిగా ఐఏఎస్ అధికారి వాణీప్రసాద్

**(మొదటి పేజీ తరువాయి)** శ్రీమతి ఎ.వాణీ ప్రసాద్ జిల్లాలో పనిచేస్తుండగానే పదోన్నతి పొంది బదిలీపై వెళ్ళిన విషయం పాఠకులకు విధితమే. అనంతరం ప్రభుత్వం ఆమెకు ఇంటర్‌మీడియట్ బోర్డు కార్యదర్శి బాధ్యతలను అప్పజెప్పింది.

జిల్లాలో ఉండగా ప్రజల అభ్యున్నతికి ఎంతో ప్రాముఖ్యమైన విద్య, వైద్య, ఆరోగ్య రంగాలపై ఆమె ప్రత్యేక దృష్టి ఉంచారు. ఆమె హయాంలో వైద్య నిధిని ఏర్పరచి జిల్లాలోని పిహెచ్‌సిలను ఆధునీకరించారు. జిల్లా అంతటా పారిశుధ్యంపై ప్రత్యేకమైన శ్రద్ధ చూపి ప్రజారోగ్యానికి ప్రాధాన్యతనిచ్చారు. ప్రభుత్వ పాఠశాలలన్నింటిలో మరుగుదొడ్లు ఏర్పాటు చేయడంతోబాటు అవకాశం ఉన్నంతవరకు సౌకర్యాలు కల్పించారు. అలాగే జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో సౌకర్యాల కల్పనకు కృషిచేస్తున్న సమయంలో జిల్లా నుంచి బదిలీపై వెళ్ళారు.

జిల్లాలో 44 ప్రభుత్వ జూనియర్ కళాశాలలుండగా, వాటిలో 30 కాలేజీల్లో కనీస వసతులు లేవు. ఈ విషయాన్ని గతంలోనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళిన వాణీ ప్రసాద్, ఈ కళాశాలల అభివృద్ధికి ఇన్నోవేటివ్ గ్రాంట్ మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పుడు ఆమెకు జిల్లాలోని కళాశాలల్ని అభివృద్ధిచేసే అవకాశం చిక్కింది. జిల్లా ప్రజల ఆప్యాయత తనకు జీవితాంతం గుర్తుంటుందని, ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శిగా నిధుల మంజూరు కోసం కృషిచేస్తానని ఆమె ఓ పత్రికకిచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

దేవుడు ఆమెకు ఆయురారోగ్యాలిచ్చి, మంచి జ్ఞానాన్ని అనుగ్రహించి చక్కని పాలనను ప్రజలకందించే కృపను అనుగ్రహించాలని, మరిన్ని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ప్రార్థన చేద్దాం.


శిక్షణ పొందండి ! శిష్యులనుగా చేయండి!!

## మరనాత వేద పాఠశాల-విశాఖ

(మరనాత విశ్వాస సమాజపు పరిచర్య)





'దైవసేవ-దేశసేవ తత్పరులైన యువతకు అద్భుత అవకాశం'

'వారు..వినని వానిని ఎట్లు విశ్వసించుదురు? ప్రకటించువాడు లేకుండ వారెట్లు విందురు?'
రోమా 10:14

జన్మ, కర్మ పాప బంధితులు, బానిసలైన మానవాళికి యేసుక్రీస్తు యొక్క అవతారంలో విముక్తి లభ్యమైనది. ఈ గొప్ప సువార్తను ప్రజలు విశ్వసించి, పాప విమోచన, ఆత్మ రక్షణ పొందాలంటే ఈ శుభవార్తను తెలుగునాట చాటించేవారుండాలి. అందుకు సుశిక్షితులైన యువత కావాలి! లేవాలి!!

ఇటువంటి దైవసేవ చేయాలనే ఆశ, దేవుడు పిలిచాడనే నిశ్చయత మరియు దేవుని పనిపట్ల సమర్పణ గలవారికి వాక్య, సేవా తర్ఫీదు నివ్వాలనే దర్శనంతో 'మరనాత వేద పాఠశాల' 25 సంవత్సరాల క్రితం దైవదాసులు శ్రీ గుళ్ళపల్లి మోజెస్ చౌదరి గారిచే స్థాపించబడింది.

నిర్వహించు కోర్సు : 1) Diploma in Biblical Studies (D.B.S) రెండు సంవత్సరములు (4 సెమిస్టర్లు)
2) Bachelor of Theology (B.Th) మూడు సంవత్సరములు (6 సెమిస్టర్లు)

అర్హతలు :- రక్షణానుభవము, సేవార్థమైన దేవుని పిలుపు, సమర్పణ, 18సం॥ పైన వయస్సు గలవారు

వాక్యతర్ఫీదు పొందనాసక్తి గలవారు అప్లికేషన్ నిమిత్తము రూ. 50/- లు పంపి, పొంది, పూర్తిచేసి వెంటనే పంపించవలెను.

స్త్రీలకు ప్రత్యేక వసతి

భోజనము, వసతి : ఉచితం
బోధనా భాష : తెలుగు

ఏప్రియల్ 10 నుండి మే 20 వరకు 6 వారముల ప్రత్యేక వేసవి తరగతులు నిర్వహించబడును.

ప్రత్యేకతలు
విద్యార్హతలు, వాక్యపరిజ్ఞానము, స్వదేశ, విదేశీ సేవానుభవం కల్గిన అధ్యాపకబృందం, వ్యక్తిగత శ్రద్ధ, క్రమశిక్షణ, సిద్ధాంత, ఆచరణాత్మక సబ్జక్టుల సమన్వయము



అప్లికేషన్లు చేరవలసిన ఆఖరు తేది : 2011 జూలై 10



వివరములకు :
రెవ. శిరిపురపు సైలస్ ప్రకాష్ M.Com., M.Div. (U.S.A)
డైరెక్టర్, మరనాత వేద పాఠశాల
ఎ.ఎస్.ఆర్. నగర్, సీతమ్మధార, విశాఖపట్నం-530013
సెల్ : 9848124651, 9949277334, 0891-2793296, 2504847



## మీరు పత్రిక సం॥ చందా రెన్యువల్ చేసారా?

మీరు మీ 'క్రైస్తవ సమాజం' పత్రిక సంవత్సర చందా రెన్యువల్ చెల్లించారా?
లేకపోతే వెంటనే చెల్లించి పత్రిక ఆర్థిక ఇబ్బందుల్లో పడకుండా సహకరించండి.
మీరు చెల్లించే చందాతో మాత్రమే పత్రిక నడిపించబడుతోందని మరువకండి.
సంవత్సర చందా కేవలం రూ.150/- మాత్రమే
అడ్రస్ : 'క్రైస్తవ సమాజం', 11-6-26/1, గాంధీనగర్-2, నర్సాపురం-534 275
సెల్ : 99630 69484



ఏ విద్యార్హత లేకపోయిన C.Th. తో ప్రారంభించి D.D. వరకు చేయవచ్చును.

## ది హెబ్రోన్ ఓపెన్ యూనివర్సిటీ

THE HEBRON OPEN UNIVERSITY
(Christian Research and Training Courses)
Govt. Regd. No. 138/06, (Autonomous) India and International USA

C.Th., B.Th., B.D., M.Div., M.Th., D.D., & Ph.D.,

ఇంటివద్దనే వుండి ఎవరి పనులు వారు చేసుకుంటూ పోస్ట్ ద్వారా చేయుటకు పైన వివరించిన (కరస్పాండెన్స్ కోర్సులు) కలవు. ఏ బేధంము లేకుండ వారి వారి అర్హతను బట్టి ప్రతి ఒక్కరు తక్కువ ఫీజులతో చేయుటకు అనుకూలమైన బైబిల్ కోర్సులు మరియు మేరేజి లైసెన్స్ అప్లై చేయుటకు కావలసిన అర్హతకు మరియు "ఆర్డినేషన్ సర్టిఫికెట్" కావలసినవారు రూ.100/- లు యం.ఓ. చేసి అప్లికేషన్ ఫారం మరియు వివరములు పొందగలరు.

127 దేశాలలో గుర్తింపు కలిగిన యూనివర్సిటీ నుండి ఎఫిలియేషన్ కలిగివున్నది.

వివరములకు : ప్రిన్సిపల్ / కరెస్పాండెంట్, బ్రదర్. యం.డబ్ల్యు. జోబ్, B.A., B.D.,
డోర్ నెం.: 17-6-8/1, ఖాదర్ వీధి, పూర్ణానందంపేట, విజయవాడ-520 003
ఫోన్ : 0866-2576167, సెల్ : 9848150167


'క్రైస్తవ సమాజం' వెబ్‌సైట్ మీ తోటి క్రైస్తవులకు పరిచయం చేయండి : www.csamajam.com

# అస్తమించిన పేద, అనాధల ఆశాజ్యోతి టిల్స్లీ

***(మొదటి పేజీ తరువాయి భాగం)*** కాయానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆమె చేసిన అపారమైన సేవలను కొనియాడారు. బేతెస్థ లెప్రసీ హాస్పిటల్ మాజీ సూపరింటెండెంట్ కె. సత్యన్నారాయణ అధ్యక్షతన జరిగిన భూస్థాపన కార్యక్రమంలో జిడియం సంఘ నాయకుడు సహో॥ కేయంజీ విజయం వాక్యోపదేశం చేస్తూ టిల్స్లీ అపోస్తలుడైన పౌలు వలే మంచి పోరాటం పోరాడి తన పరుగు కడముట్టించారని, అమె కొరకు మంచి బహుమానం దేవుని సన్నిధిలో దాచబడి ఉందని, ఆమె చూపిన మాదిరిలో మనమంతా నడవాలన్నారు. నర్సాపురం ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు పాల్గొని పేదలు, అనాధలకు ఆమె చేసిన సేవలు మరువరానివని, నర్సాపురం ఓ మహోన్నత వ్యక్తిని కోల్పోయిందని, ఆమె లేని లోటు తీరనిదని అన్నారు. జీవన్ జ్యోతి ప్రెస్ అధ్యక్షులు డా॥ కె. విల్సన్ మాట్లాడుతూ మిషనరీగా ఆమె ఎంతో నమ్మకంగా చేసిన సేవలను కొనియాడారు. మిస్ టిల్స్లీ తల్లిదండ్రులు, వారి కుటుంబ సభ్యులు చేసిన సేవలను కూడా ఆయన గుర్తుచేశారు. మిషనరీలు డెల్టా ప్రాంతానికి ఎనలేని సేవలందిచారని కొనియాడారు. మిషన్ హైస్కూల్ కరెస్పాండెంట్ సహో॥ ఎస్.బి.భాస్కరరావు మాట్లాడుతూ కఠోరమై కష్టాలు ఎదురైనప్పుడు సేవలో ఆమె చూపిన తెగువను, ఆమె చూపిన ధైర్యాన్ని కొనియాడారు. మిషన్ హైస్కూల్‌లోని ఓ బ్లాక్ నిర్మాణానికి ఆమె 26 లక్షల రూపాయిలు భూరి విరాళంగా ఇచ్చారని తెలియజేస్తూ ఇతరుల సేవ పట్ల ఆమె ధాతృత్వాన్ని గుర్తుచేశారు. ఆ బాక్‌కు టిల్స్లీ పేరునే పెట్టినట్లు ఆయన తెలిపారు. శెట్టిపేట ఫీల్డ్ జిడియం నాయకులు జెఫన్యా నర్సాపూర్ క్రిస్టియన్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డా॥ కల్యాణి థామస్, సహో॥ జఫన్యా, మిషనరీలు, బేతెస్థ లెప్రసీ హాస్పిటల్ సూపరింటెండెంట్ పాల్‌రాజు, బేతనీ సంఘ నాయకులు సహో॥ చదలవాడ జ్ఞానప్రకాశ్, ఎస్. పెర్సిపాల్, ఎస్.పాల్, ది. నర్సాపూర్ జిడియం సంఘనాయకులు ఎం. లూథర్ కుమార్, యం. అహాజ్‌రాజ్, బి.కృపానందం, ఇమ్మానుయేల్ సంఘ నాయకులు జి.సిమియోన్, సికిలి విధ్యాస సంస్థల డైరెక్టర్ శ్రీమతి ఉమ గ్రేస్ సికిలి తదితరులు టిల్స్లీ సేవలను శ్లాఘించారు.

అనంతరం శ్రీమతి యం. సంతోషం మాట్లాడుతూ టిల్స్లీ అమ్మగారి ప్రేమ మాటల్లో వర్ణించలేనిదని, ఆమె తగ్గింపు స్వభావం అందరికీ మాదిరికరమైనదని, కేవలం దేవునిపై విశ్వాసముంచి ఈ సేవను ముందకు నడిపిన సందర్భాలు ఎన్నో గుర్తుచేశారు. మరెన్నో విశేష గుణలక్షనాలను ఆమె వివరిస్తూ కన్నీళ్ళపర్యంతమయ్యారు.

కార్యక్రమంలో తమ ప్రగాఢ సంతాపాన్ని, టిల్స్లీ పట్ల తమకున్న అపార అభిమానాన్ని చాటుకోవడానికి స్థానిక వొకేషనల్ జూనియర్ కాలేజీ కరెస్పాండెట్స్, ప్రముఖ వ్యాపారవేత్తలు, సంస్థల అధినేతలు హాజరై ఘన నివాళులర్పించారు. హాజరైనవారిలో రాజకీయ ప్రముఖులు కోటిపల్లి సురేష్, నర్సాపూర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ & టెక్నాలజీ వ్యవస్థాపకులు బ్రదర్ జాన్సన్ మేడిది, సన్‌షైన్ స్కూల్ కరెస్పాండెంట్ యం. జయప్రకాష్, ఒకేషనల్ జూనియర్ కాలేజీల కరెస్పాండెంట్స్ లయన్ దాసరి దేవరాజు, పాస్టర్ కె.మోజెస్, యం.మోజెస్, ఎం.సి.బి. బాబ్జి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ నాయకులు మాదిరెడ్డి వెంకట్, మాదిరెడ్డి ఆనంద్, న్యూ జనరేషన్ కోపరేటివ్ సొసైటీ బ్యాంక్ ఛైర్మన్ మరియు టాయ్ సిటీ అధినేత ప్రత్తి రాధాకృష్ణ, మిషన్ హైస్కూల్ మాజీ హెచ్‌యం ఎ. రవీందర్, హెచ్‌యం టి. సామ్యెల్ బాబ్, జిడియం పాలకొల్లు నాయకులు టి.జె.సిడ్నీ మరియు ఎమ్మాయు పెద్దలు, వివిధ జిడియం ఫీల్డ్ సంఘాల నాయకులు, సేవకులు, అశేష ప్రజలు విచ్చేసి ఘన నివాళులర్పించారు.

అనంతరం టిల్స్లీ భౌతిక కాయాన్ని పూలతో అలంకరించిన వాహనంపై ఊరేగింపుగా దైవసేవకులు క్రైస్తవ భక్తి గీతాలు ఆలపిచుకుంటూ బేతనీ బరియల్ గ్రౌండ్‌కు చేరుకున్నారు. అక్కడ జి.సిమియోన్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించి టిల్స్లీ దేహాన్ని వాక్యప్రకారం మంటికి మన్నుగా అప్పగించారు.

టిల్స్లీ జీవిత విశేషాలు, ఆమె సేవలో ఎదుర్కొన్న సవాళ్ళు, ఆమె మనకు మిగిల్చి వెళ్ళిన సందేశం తదితర ఆసక్తికర అంశాలతో కూడిన ప్రత్యేక సంచికను త్వరలో విడుదల చేయనున్నాము. మిస్ టిల్స్లీతో తమకు ఉన్న అనుబంధాన్ని రచన లేదా ఫోటో రూపంలో మాకు అందజేసినా, అడ్వర్‌టైజ్‌మెంట్స్ రూపంలో సహకరించదలిచినా 'క్రైస్తవ సమాజం' సెల్ నెంబర్లకు వెంటనే సంప్రదించండి : 9963069484, 9959083054 లేదా csamajam@gmail.com కు మెయిల్ చెయ్యండి.


టిల్స్లీ భౌతిక కాయానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటిస్తున్న స్థానిక ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు


కార్యక్రమానంతరం హాస్టల్ ప్రాంగణం నుండి బయలుదేరిన టిల్స్లీ అంతిమ యాత్ర


టిల్స్లీ భౌతిక కాయం వద్ద శ్రద్ధాంజలి ఘటిస్తున్న స్థానిక మిషన్ సంస్థల సిబ్బంది


టిల్స్లీ భౌతిక కాయాన్ని బరియల్ గ్రౌండ్‌కు తరలిస్తున్న సమయంలో బోరున విలపిస్తున్న హాస్టల్ విద్యార్థులు


వలందరరేవు-మిషన్ హైస్కూల్ ప్రధాన రహదారిలో టిల్స్లీ అంతిమ యాత్ర


బేతని సమాధుల తోటలో టిల్స్లీ సమాధి వద్ద శ్రద్ధాంజలి ఘటిస్తున్న మాజీ ఎమ్మెల్యే కొత్తపల్లి జానకిరామ్

# దూతలు


బిషప్ డా॥ బూసి సుగుణరావు
శీతారాంపురం

***ప్రభువునందు ప్రియులైన పత్రికా పాఠకులకు, శ్రేయోభిలాషులకు మన రక్షకుడైన యేసు క్రీస్తు పుణ్య నామమున శుభాభివందనములు.***

'ఏంజిలోస్' అనే గ్రీకు పదం 'వార్తాహరుడు' అనే అర్థానిస్తుంది. బైబిల్‌లో దేవదూతలు చేసే పని ఇదే. దేవుని వద్ద నుంచి సందేశాలను మనుషులకు తెలియజేయడం. కొన్ని సందర్భాల్లో దేవ దూతలు సందేశాలను తెలియజేశారు. కొన్ని సందర్భాల్లో వ్యక్తిగత ఆజ్ఞలిచ్చారు.(ఆది. కాం. 16:7-12, సంఖ్యా. 22:22-35, లూకా 1:11-20, 26-38) మరికొన్ని సందర్భాల్లో మనుషులకు కలలో కనిపించి సందేశాలనిచ్చారు (ఆది.31:10-13, మత్తయి 1:20,21). దర్శనాల్లో దూతల ప్రత్యక్షత మామూలే. దేవదూతల ద్వారా దర్శనాలు కలిగాయి. దేవదూతలు దర్శన భావాన్ని విడమరిచి చెప్పారు (జకర్యా 1:7-17, 5:5-11, అ.కార్య 10:3-23, ప్రక.10:1-11). దేవదూతలు కేవలం వార్తాహరులు మాత్రమే కాదు. దేవుని ప్రతినిధులుగా వారు ప్రజలను కాపాడారు(నిర్గమ. 14:19-23, కీర్తన 34:7, దాని. 6:32). దేవునికి వ్యతిరేకంగా మానవులు పాపం చేసినప్పుడు దేవదూతలు వారిని శిక్షించారు కూడా(1 సమూ. 24:11-17). దేవుని ప్రజల శత్రువులకు, దుష్టశక్తులకు దేవదూతలు, శిక్ష విధించారు (నిర్గమ. 12:23, 29,30, యెషయా 37:36, మత్తయి 13:49,50, ప్రకటన 14:14-20, 20:1-13). పరలోకంలో దేవుని సింహాసనము యెదుట ఉండేవారిలో దేవదూతలు ముఖ్యులు (యోబు 1:6, జకర్యా 3:7). అరణ్యములో యేసును సాతాను శోధించినప్పుడు(మత్తయి 4:2-10) దేవదూతలు యేసుకు పరిచర్య చేశారు(మత్తయి 4:11). యేసు పునరుత్థానము దేవదూత ద్వారా జరిగియున్నది (మత్తయి 28:2). పొడవైన దుస్తులతో రెక్కలు కలిగిన జీవులుగా దేవదూతలను చిత్రించడం కద్దు. అయితే బైబిల్‌లో దూతలు అనేక రూపాల్లో ప్రత్యక్షమౌతారు. మోషే మండుచున్న పొదలో దూతను చూసాడు(నిర్గమ.3:2). ఆకాశానికి భూమికి మధ్యనున్న నిచ్చెనపై దేవదూతలు పైకి ఎక్కుతూ, క్రిందికి దిగుతుండడం యాకోబు దర్శించాడు(ఆది. కాం. 28:12). బహుశా యాకోబుతో పెనుగులాడిన నరుడు, దేవదూతయైయుండవచ్చు. అబ్రహాము ఇంటిలో భోజనముచేసి అబ్రహాముకు కుమారుడు జన్మిస్తాడని తెల్పిన ముగ్గురిలో ఇద్దరు దేవదూతలైయుండవచ్చు(ఆది. కాం.18:1-10). అగ్నిగుండములో ప్రత్యక్షమై దానియేలును, వాని స్నేహితులను కాపాడిన వ్యక్తి రూపము దేవదూత రూపము పోలినదై యున్నదని ప్రస్థావించడం చూడగలం(దాని.3:21-25). దేవాలయములో అతిపరిశుద్ధ స్థలములో ఉండే రెక్కలు గలిగిన జీవులు(సెరాపులు) కూడా దేవదూతలను పోలినవారే (యెషయా 6:1-7). పేతురును చెరసాల నుంచి వెలుపలకు రప్పించిన దూత మెరుపు వేగముతో ప్రత్యక్షమై చెరసాల భటులకు పేతురును కనిపించకుండా చేసారు(అపో॥ కార్య.12:6-10). బైబిల్‌లో కొన్ని దూతలకు పేర్లున్నవి. గాబ్రియేలు గురించి దానియేలు గ్రంథం చెపుతోంది(దాని. 9:21). ఈ గాబ్రియేలు మరియకు ప్రత్యక్షమయ్యాడు(లూకా 1:26-28). మిఖాయేలు అనే దేవదూత దేవుని ప్రధాన దూతలలో ఒకటైయున్నది(దాని. 10:13). ఒకప్పుడు సాతాను కూడా పరలోకంలో ముఖ్యులైన దూతలలో ఒక దూతగా పరిగణింపబడియున్నది (యోబు 1:6, జకర్యా 3:1). క్రొత్తనిబంధన కాలంలో సాతానును అతని దూతలైన దయ్యాలను ఓడించడంలో దేవునికి బాసటగా నిలిచిన పరలోక జీవులుగా దేవదూతలు మరింత ప్రాచుర్యం పొందారు.

## ఆయన కొరకు మనం

ఆయన కొరకు మనం
మనమంతా శ్రీయేసుని జ్యోతులం
అనుదినం లోకంలో
క్రీస్తు కొరకు వెలిగే ప్రమిదలం
ప్రజల కన్నీటిని వాక్యమనే ఖర్చీప్‌తో
తుడిచే స్నేహితులం *(యోహాను 15:14)*
అనేకులకు మన ప్రార్థన అనెడి
ఔషధంలో స్వస్థత కలిగించే డాక్టర్లం
ప్రజలందరి రక్షణ కొరకు
కన్నీటితో ప్రార్థించే ప్రార్థనాపరులం
అనేకులకు మేళ్ళు కలగాలని
పరితపించే శ్రేయోభిలాషులం
మనమెప్పుడూ చెప్తాం సత్యం
అందుకే అనుక్షణం మనకి జయం
సేవలో ప్రభువు ఇస్తుంటాడు
అనుదినం 'అద్భుతమై మన్నా'
లోకంలో ఈ 'మన్నా'కి సాటిలేదు
ఇది నిజం అమ్మా!
మన జీవితం మనోహరం
మన సేవ మనోహరం
మనం క్రీస్తుకే మనోహరులం
అందుకే సేవలో మనకన్నీ విజయాలే
అద్భుత దిగ్విజయాలే!
ఆయన మధురంపు మాటలే
అందరికీ పరిచయం చేస్తూ
ఆయన రక్షణను అనేకులకు రుచి చూపిస్తూ
అనుదినం ఆనందంతో సాగించుదాం మన జీవిత యాత్ర
క్రీస్తు రెండవ రాకడ వరకు
మనం ఆయన కొరకు వాడబడదాం ఇలా ఇల!

**-స్వీటీ ప్రజ్వల,** *బి.ఎస్సీ., బి.యిడి.,* **ఏలూరు**

## థెరిస్సా పాల్ రచించిన 'చరిత్ర సృష్టించిన స్త్రీలు' పుస్తకావిష్కరణ

**విజయవాడ** : బ్రదర్ మాచవరపు ప్రసాద్ ఆధ్వర్యంలో భారత దేశం కోసం, రాష్ట్రాల కోసం, జిల్లాల కోసం, విజయవాడ కొరకు, ప్రధాని, ముఖ్యమంత్రి, ఎంపీలు, ఎమ్మెల్యేల కొరకు, ఫిల్మ్ ఇండస్ట్రీ కొరకు, రైతులు, సాఫ్ట్‌వేర్...ఇంకా అనేక అంశాలపై వరుసగా పాస్టర్ సంపత్‌కుమార్, దానియేలు, రత్నం ఫ్రాన్సిస్, జెబెదయి, ఆంద్రూస్‌లు సుదీర్ఘ ప్రార్ధనలు చేశారు. జూన్ 20 సోమవారం ఉదయం 10 గం॥ల నుండి గోపాల్‌రెడ్డి రోడ్డులోగల సీఎస్సై చర్చి ఈస్ట్ పేరిష్ చర్చిలో కన్వీనర్ రెవ. పీటీ వర్గీస్, రెవ.అల్లూరి విశ్వప్రసాద్‌ల ఆధ్వర్యంలో జరిగిన స్త్రీల ఉజ్జీవ సదస్సు ప్రారంభానికి ముందుగా ఈ విధంగా ప్రార్ధించారు. అనంతరం బిషప్ రాజ్‌కుమార్ తండ్రి కుమార పరిశుద్ధాత్మ నామంలో డా॥ థెరెసాపాల్ రచించిన 'చరిత్ర సృష్టించిన స్త్రీలు' పుస్తకాన్ని ఆవిష్కరించారు.థెరెసాపాల్ ఆంగ్లంలో ప్రసంగించినప్పటికీ మధ్యలో చాలా సార్లు తెలుగులో మాట్లాడారు. రాష్ట్రపతి ప్రతిభాపాటిల్, యుపీఏ చైర్ పర్సన్ సోనియాగాంధీ, బెంగాల్ సీయం మమతా బెనర్జీ, తమిళనాడు సీయం జయలలిత, మన హోం మంత్రి సబితా ఇంద్రారెడ్డి...ఈ విధంగా దేవుడు స్త్రీలను హెచ్చిస్తున్నాడన్నారు. పీఎస్ పరంజ్యోతి సామ్యేల్ తెలుగు అనువాదం చేశారు.

స్త్రీలు దాదాపు ఐదారు వందల మందికి పైగా హాజరయ్యారు. పాల్గొన్న పురుషులు 40 మందిలో కె. ఫిలిప్, గుర్రం కాలేబు, దంతాల సుందర్రావు, రావుల పురుషోత్తం, కోలా డానియేలు తదితరులున్నారు.

## హెప్సిబాకు సీయం అభినందనలు



**విజయవాడ** : సివిల్స్‌లో జనరల్ కేటగిరీలో 20వ ర్యాంకు సాధించిన విజయవాడ వాసి కొర్లపాటి హెప్సిబా రాణీని ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి అభినందించారు. ఐఏఎస్ జాతీయ స్థాయిలో టాపర్‌గా నిలవడమంటే సామాన్యమైన విషయం కాదని ఆమెను అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి దేశానికి, రాష్ట్రానికి పేరు ప్రతిష్టలు తేవాలని కోరుతూ ప్రశంసించారు. జూన్ 21వ తేది మంగళవారం కృష్ణా జిల్లా పర్యటన సందర్భంగా విజయవాడ విచ్చేసిన ముఖ్యమంత్రికి స్థానిక ఎంపీ లగడపాటి రాజగోపాల్ హెప్సీబాను పరిచయం చేశారు.

**సేవ ఫలింపు కొరకు ప్రార్ధించండి :** నర్సాపురం 'యూత్ గాస్పెల్ టీమ్' వారు జూన్ 27 నుండి జూలై 2వ తేది వరకు నల్గొండ జిల్లాలో 53 గ్రామాలలో సువార్త ప్రకటించి వచ్చారు. ప్రకటించిన సువార్త ఫలించు లాగున ప్రార్ధించమని టీమ్ కార్యదర్శి పాస్టర్ బీఎస్ మిల్టన్ కోరారు.

"ఇప్పటి కాలపు శ్రమలు ఎన్నతగినవి కావు" (రోమా 8:18)
క్రీస్తు కొరకు శ్రమలనుభవిస్తూ, హతసాక్షులైన ప్రియులకు అంకితం

### ఆ మరణాల తోరణాలు ఈ సువార్తకు స్వాగతాలు

కసికున్న కోరిక కొంతైన తీరకముందే
బాధించేవారు కాస్తంతైన తృప్తిపడకముందే
పగ సగమన్న తీర్చుకోకముందే మరణించాడు

ఆరోహనుడైన యేసయ్యనేమి చెయ్య చేత కాక
ఇక మిగిలిన కసి పగలు పొగలై సెగలై
ప్రతాపోద్రేకాలకు భగ్నమైన భక్తుల బలులు

ఆ మరణాల తోరణాలు - ఈ సువార్తకు స్వాగతాలు
నశించే ఆత్మల రక్షణకై - అద్భుత ఆహ్వానాలు
సిల్వత్యాగానికి తార్కాణాలు - పవిత్ర చరిత్ర ఆభరణాలు

కొనసాగుతూనే వున్నాయి అసాంఘిక తొందరలు
చెలరేగుతూనే వున్నాయి చిత్రహింసల దొంతరలు
పెట్రేగుతూనే వున్నాయి దారుణ దాడుల పరంపరలు

ఆగని దౌర్జన్యాల విన్యాసాలు - పవిత్ర ప్రాణాలు
నిష్కల్మష దైవ సుతులు, సుమతులు - హతులు
నిష్కారణ ద్వేషాగ్నికి భక్తులు - ఆహుతులు

హతసాక్షుల లెక్కపూర్తి యగు వరకు యిది జరుగు
క్రీస్తు నీకోసం పడినపాట్లలో - కొదువైన వాట్లలో
నీ వంతు కొంతైన నీ శరీరమందు - శ్రమ పొందు

భీతిల్లక, తల్లడిల్లక - ఈ పవిత్ర యాత్రయందు
హతమార్చిన మూర్ఖులనే - ప్రభుప్రేమ తప్పక మార్చు
ప్రకటించు మనసార! నోరార, వూరూర!!
నీతి కిరీటము నిక్కముగ నీకు దక్కు!!

(ఆధారాలు : ప్రకటన 6:11, కొలస్స. 1:24)

–రెవ. డా॥ కె.జె. రూఫస్, మిర్యాలగూడ

## ఘనంగా జరిగిన బేతని యూత్ ఫెలోషిప్ శతవార్షికోత్సవ సువార్త సంగీత మహోత్సవాలు

**నర్సాపురం** (ప॥గో॥జిల్లా) : బేతనీ సంఘంలో యౌవనస్తుల పరిచర్య ప్రారంభించి నూరేళ్ళు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకొని శతవార్షికోత్సవ సువార్త సంగీత మహోత్సవాలను జూన్ 10,11,12 సందేశాలను, సంగీతాన్ని శ్రద్ధగా విన్నారు. డా॥ పెనూయేల్ రాబిన్‌సన్ (చెన్నై), డా॥ కె.రత్నకుమార్ (చిలకలూరిపేట) అద్భుతమైన సందేశాలందించారు. సంగీత ప్రాధాన్యత గల ఈ సువార్త సభలలో ప్రముఖులు చదలవాడ జ్ఞానప్రకాశ్, సికిలి విద్యా సంస్థల కరెస్పాండెంట్ ఎస్. పెర్సిపాల్ అధ్యక్షులుగా ఉండి నడిపించారు. ఈ మూడు రోజుల సభల కార్యక్రమాల్లో రెవ. కేఎల్‌పీ మోజెస్, సంఘ పెద్దలు సహో॥




డా॥ కె. రత్న కుమార్, డా॥ ఏఆర్ స్టీవెన్‌సన్‌లతో బేతని సంఘ పెద్దలు, బేతని యూత్ ఫెలోషిప్ నాయకులు, బేతనీ క్వయిర్ వారు

తేదీలలో బేతనీ ఓపెన్ థియేటర్‌లో ఏర్పాటు చేశారు. మొదటి రోజు వర్షం వల్ల కొద్దిపాటి అంతరాయం కలిగినప్పటికీ మూడు దినాలు ఎంతో ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాలు బేతనీ యువతలోనే కాకుండా సభలకు విచ్చేసిన బేతనీ అనుబంధ సంఘాల నుండి విచ్చేసిన విశ్వాసుల్లో కూడా నూతనోత్సాహాన్ని, ఉజ్జీవాన్ని నింపాయి. సభలకు ముందు అనేక దినాలు సహోదరి శ్రీమతి మేరి జ్ఞానప్రకాశ్ ప్రోత్సాహంతో ఆలయంలో చేరి యూత్ ఫెలోషిప్ వారు, పెద్దలంతా కలసి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఫలితంగా అనేక మంది అన్యులు ఈ సభలకు ఎంతో ఆసక్తిగా వచ్చి రచయిత, గాయకుడు, సంగీత దర్శకుడు మరియు సింఫోనీ గాస్పెల్ టీమ్ అధినేత డా॥ ఏఆర్ స్టీవెన్సన్ (హైదరాబాద్) సుమధుర గానాల ద్వారా సువార్తనందించారు.

ప్రముఖ సువార్త గాయిని, బేతనీ క్వయర్ డైరెక్టర్ శ్రీమతి వి. విజయ సుధాకర్ ఆధ్వర్యంలో బేతనీ క్వయిర్‌లో పాల్గొన్న యువతీ యువకులు తమ అద్భుత గానాలతో శ్రోతలను ఆకట్టుకున్నారు.

ఈ మూడు రోజులు వరుసగా 'క్రైస్తవ సమాజం' ఎడిటర్ వీఎస్ సుధాకర్, బేతనీ సంఘ అధ్యక్షులు ఎస్.పాల్, సి.శ్యాంప్రసాద్, కె.ఉత్తమ్‌కుమార్, కె. జేసుదాస్,తదితర్లు పాల్గొని ప్రార్ధించుటలో, వాక్య పఠన చేయుటలో సహకరించారు. యూత్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ యం.సురేష్, రిపోర్ట్ చదివి వినిపించారు. శెక్రటరీ యస్.సురేష్ వందన సమర్పణ చేశారు. బేతనీ యూత్ భవిష్యత్తులో మరింతగా దేవునిలో బలపడి, అనేక మంది యువతీ యువకులను రక్షణ మార్గంలోనికి నడిపించి, దేవుని కొరకు బలమైన కార్యాలు చేపట్టునట్లు ప్రతి ఒక్కరు ప్రార్ధించాలని బేతని యూత్ ఫెలోషిప్ వారు కోరుతున్నారు.

## గ్రంథాలన్నీ దేవుని మాటలేనా?

## IS EVERY BOOK THE WORD OF GOD?

**–యాళ్ళ సోము రతన్ అరోరా, కాకినాడ**

ఆధ్యాత్మికతకు సంబందించి అనేక గ్రంధాలు ఈ ప్రపంచంలో మనకు లభ్యమౌతున్నాయి. హైందవులు వేదాలు, భగవద్గీత మొదలైన గ్రంధాలను, క్రైస్తవులు బైబిల్, ముస్లింలు ఖురాన్‌ను, ప్రామాణిక గ్రంథాలుగా నమ్ముతున్నారు. మత సామరస్యం కోసం చాలా మంది మాట్లాడుతూ అందరి దేవుళ్ళు సమానమేనని, అన్ని గ్రంధాలూ దైవ ప్రేరేపితాలేనని చెబుతున్నారు. కొంత మంది క్రైస్తవ బోధకులు కూడా ఇతర గ్రంధాలలోనికి చొరబడి బైబిలుతో సారూప్యము గల కొన్ని శ్లోకాలను లేక సురాలను చూపిస్తూ వేదాలలో యేసు వున్నాడని, ఖురాన్‌లో యేసు వున్నాడని, ఇతర గ్రంధాలు కూడా క్రీస్తును గూర్చే సాక్ష్యమిస్తున్నాయని బోధిస్తున్నారు. ఇది నిజమా? అన్ని గ్రంధాలు మనం ఆరాధిస్తున్న దేవుడే వ్రాసాడా? దీనికి బైబిలు అంగీకరిస్తుందా? చూద్దాం.

దేవుని మాటలు ప్రపంచానికి పరిచయం చేయబడే విధానాన్ని గమనిస్తే పూర్వకాలమందు నానా సమయములలోను నానా విధములు గాను ప్రవక్తల ద్వారా మన పితరులతో మాట్లాడిన దేవుడు ఈ దినముల అంతమందు కుమారుని ద్వారా మనతో మాటలాడెను (హెబ్రీ 1:1,2). ఈ వచనాన్ని బట్టి మన పూర్వికులకు ప్రవక్తల ద్వారా దేవుని మాటలు అందాయని తెలిసింది. ఇంతకూ ఎవరా ప్రవక్తలు? ఖచ్చితంగా బైబిలులో చెప్పబడిన దావీదు, మోషే, ఏలియా, యెషయా, యిర్మియా... మొదలైనవారే తప్ప మరే ఇతర వ్యక్తులు కాదు. యేసు క్రీస్తు గాని అపోస్తలులు గాని బోధించేటప్పుడు బైబిలులోని పాత నిబంధనలో గల వాక్యాలనే ఎత్తి చూపేవారు తప్ప అప్పటికే వ్రాయబడిన వేదాలను గూర్చి ఎప్పుడూ ప్రస్తావించ లేదు. పౌలు దేవుని రాజ్యమును గూర్చి పూర్తిగా సాక్ష్యమిచ్చుచూ, మోషే ధర్మశాస్త్రములో నుండియు, ప్రవక్తలలో నుండియు సంగతులెత్తి యేసును గూర్చి వివరంగా బోధించుచూ వారిని ఒప్పించుచుండెను(అపో॥కార్యాలు 28:23). పౌలు యేసును గూర్చి పూర్తిగా వెల్లడి పరచడానికి పాత నిబంధన గ్రంధాన్నే ప్రామాణికంగా ఎన్నుకున్నాడు తప్ప మరే ఇతర గ్రంధాల జోలికి పోలేదు. మరో వాక్యం చూడండి– అంతట యేసు– మోషే ధర్మశాస్త్రములోను ప్రవక్తల గ్రంధములలోనూ, కీర్తనలలోనూ నన్ను గూర్చి వ్రాయబడినవన్ని నెరవేరవలెనని నేను మీతో ఉండినపుడు మీతో చెప్పిన మాటలు నెరవేరినవని వారితో చెప్పెను (లూకా 24:44). యేసు పల్కిన ఈ మాటలలో ఆయనను గూర్చిన వివరణ కేవలం బైబిలులో గల పాత నిబంధనలోనే వున్నది గాని మరే ఇతర గ్రంథంలో లేదని అర్థమగుచున్నది. ఒకవేళ వేదాలలో కూడా యేసును గూర్చిన వివరణ ఉంటే ధర్మశాస్త్రము, క్తీనలు, ప్రవక్తల గ్రంధాలతోపాటు వేదాలలో కూడా నన్ను గూర్చి వ్రాయబడినవన్నియు నెరవేరినవని అనాలి. కాని అసలు వేదాల ప్రస్థావన బైబిలులో లేనే లేదు. ప్రవక్తల ద్వారా మన పితరులకు దేవుని మాటలు అందాయి. తరువాత యేసు శరీరధారియైయున్న దినములలో దేవుని మాటలు అందాయి. తరువాత యేసు క్రీస్తు తన శిష్యులతో పలికిన మాటలను చూడండి. నేను మీతో చెప్పవలసిన అనేక సంగతులు కలవు ఇప్పుడు మీరు వాటిని సహింపలేరు. అయితే ఆయన, అనగా సత్యస్వరూపియైన ఆత్మ వచ్చినప్పుడు మిమ్మును సర్వ సత్యములోనికి నడిపించును (యోహాను 16:13). యేసు తన శిష్యులతో చెప్పవలసిన సంగతులు ఇంకనూ ఉన్నవి అంటున్నాడు.అయితే అప్పటికే వేదాలు సంపూర్ణంగా వ్రాయబడి ఉన్నాయి. ఒకవేళ వేదాలే దైవ ప్రేరేపితాలైతే మరలా చెప్పవలసిన సంగతులు ఇంకా ఉన్నాయని, ఆ మిగిలిన చెప్పవలసిన భాగాన్ని పరిశుద్ధాత్ముడు చెపుతాడని యేసు ఎందుకు చెపుతున్నాడు? అప్పటికే సంపూర్ణంగా వ్రాయబడిన వేదాలనే చదువుకోమని చెప్పవచ్చు కదా! ఇశ్రాయేలీయులకు వేదాలు అందుబాటులో లేని కారణంగా యేసు వారితో అలా చెప్పియుండవచ్చని కొందరు భావించవచ్చు. లేకపోతే మానవులు జాతులుగా విభజింపబడిన కారణంగా హిందువులకు వేదాలను, క్రైస్తవులకు బైబిలును, ముస్లింలకు ఖురాన్‌ను ఇంకా చాలా మందికి చాలా రకాలైన గ్రంధాలను దేవుడు ప్రామాణికంగా ఇచ్చాడు అని కొంతమంది వాదించ వచ్చు. అటువంటి వారు కాస్త బైబిలు వాదనను వినవలసినదిగా విన్నవిస్తున్నాను.

ఇంకావుంది...

**వచ్చే సంచికలో కలుద్దాం. దైవాశీసులు.**




విశ్వాసులు మరియు అవిశ్వాసుల జీవితాలలో ఎదురయ్యే అనేక ప్రశ్నలకు సహో॥ యాళ్ల సోము రతన్ ఆరోరా దైవ జ్ఞానంతో ఇచ్చిన సమాధానాలు 'జ్ఞానఘోష' అనే 240 పేజీల పుస్తకంలో లబిస్తాయి. వెల కేవలం రూ.60/– కావలసిన వారు సంప్రదించండి :

**యాళ్ళ సోము రతన్ అరోరా, # 46-1-15, చర్చ్ స్క్వేర్, జగన్నాయక్‌పేట, కాకినాడ, తూ॥గో॥జిల్లా**

# ఎన్నికైన విపిపిఎఫ్ నూతన కమిటీ

- పాస్టర్లకు వెంటనే ఇళ్ళు కేటాయించాలి
- చర్చిలకిచ్చే కమర్షియల్ కరెంటు బిల్లును రెసిడెన్షియల్‌గా మార్చాలి
- క్రైస్తవుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి
- ఉప ముఖ్యమంత్రిని కలిసి వినతి పత్రం అందజేత

*బ్రదర్ రత్నం ఫ్రాన్సిస్, ప్రతినిధి, 'క్రైస్తవ సమాజం' విజయవాడ*

**విజయవాడ** (కృష్ణా జిల్లా) : దళిత క్రైస్తవులను షెడ్యూల్డ్ కులాలలో చేర్పించి వారికి ప్రభుత్వ పరంగా రావలసిన రాయితీలను కల్పించాలని 'ది విజయవాడ పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్' (విపిపిఎఫ్) అధ్యక్షులు రెవ. డా॥ ఏలియా కొడాలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనరసింహా కు వినతి పత్రం అందజేస్తున్న విపిపిఎఫ్ ప్రధాన కార్యదర్శి సామ్యేల్ యం. జాన్

జూన్ 13వ తేది సోమవారం లబ్బీపేట, బేతేల్ మినిస్ట్రీస్ కార్యాలయంలో జరిగిన విపిపిఎఫ్ సర్వసభ్య సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా డా॥ ఏలియా కొడాలి మాట్లాడుతూ క్రైస్తవ ప్రార్థన మందిరాలకు కరెంట్ చార్జీలను కమర్షియల్ బిల్లుగా ఇస్తున్నారని దానిని రెసిడెన్షియల్ బిల్లుగా మార్చాలని, జెఎన్‌యుఆర్‌యం స్కీమ్ క్రింద పాస్టర్లకు గృహ వసతిని వెంటనే కల్పించాలని డిమాండ్ చేశారు. క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్‌కు వెంటనే నిధులు విడుదల చేయాలని కోరారు. ఈ మేరకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి సి.దామోదర రాజనరసింహాకు ఒక వినతి పత్రాన్ని అందజేశారు.

ఈ సమావేశంలో ఎన్నుకోబడిన నూతన కమిటీలో అధ్యక్షులుగా రెవ. డా॥ ఏలియా కొడాలి, ఉపాధ్యక్షులుగా రెవ. డా॥అబ్రహాం వెస్లీ, రెవ.డా॥ కె. చంటి రాజు, రెవ. డా॥ లంకా కుణాకర్‌దాస్, రెవ. మెరుగు ప్రసాద్, జనరల్ సెక్రటరీగా బ్రదర్ సామ్యూల్ యం. జాన్, జాయింట్ సెక్రటరీగా పాస్టర్ దేవరపల్లి రాజారత్నం, పాస్టర్ జక్కుల కోటేశ్వరరావు, ట్రెజరర్‌గా రెవ. పి. ఇమ్మానుయేలు, అసోసియేట్ ట్రెజరర్‌గా పాస్టర్ ఆర్.వి.శాస్త్రి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా రెవ. విశ్వనాధపల్లి యోబు, జె.చిన్నారావు, కె. కృపాకర్, సిహెచ్. ఇశాక్, పి. ఇజ్రాయిల్, జి.వాగ్ధానబాబు, సిహెచ్ సమూయేలు, డి.కిరణ్‌కుమార్, అడ్వయిజరీ బోర్డు సభ్యులుగా రెవ. డా॥ పి.జాన్ విలియమ్స్, రెవ. కోట వరప్రసాద్, రెవ. జి.మేలివజ్రం, రెవ.జేడీ జయరావు, జీసీ ఎడ్వర్డ్, ఎ. ప్రభుదాస్, సీహెచ్ ఆదాం తదితరులున్నారు.

# నర్సాపురంలో వైస్ మెన్ క్లబ్ ప్రారంభం

**నర్సాపురం** (ప॥గో॥జిల్లా) : 'హక్కుల కన్నా బాధ్యతలు మిన్న' అనే ప్రధాన సూత్రంతో ప్రపంచ వ్యాప్తంగా 73 దేశాలలో 1584 క్లబ్‌లు కలిగి పలు ఆదర్శవంతమైన కార్యక్రమాలు చేయుటలో ప్రసిద్ధి పొందిన 'వైస్ మెన్ ఇంటర్నేషనల్' నర్సాపురంలో తమ క్లబ్‌ను స్థాపించుటకు అనుమతి ఇవ్వడం ఎంతో శుభ పరిణామమని నర్సాపురం క్లబ్ ప్రెసిడెంట్ రెవ. జోసెఫ్ రాజు కొమానపల్లి అన్నారు.





ప్రమాణం చేస్తున్న వైస్‌మెన్ క్లబ్ ఆఫ్ నర్సాపూర్ నూతన కమిటీ, (ఇన్‌సెట్‌లో) అధ్యక్షోపన్యాసం చేస్తున్న రెవ. జోసెఫ్‌రాజు కొమానపల్లి, ఉత్తమ వైస్‌మెన్ అవార్డును అందుకున్న రెవ. ప్రతాప్ సిన్హాను సన్మానిస్తున్న క్లబ్ సభ్యులు

2011 జూన్ 29వ తేదిన సరిపల్లి హెర్మోన్ ఒకేషనల్ జూనియర్ కాలేజీ క్యాంపస్‌లో వైస్ మెన్ క్లబ్ సెంట్రల్ ఇండియా రీజియన్ గవర్నర్, డైరెక్టర్ మరియు ఇతర అధికార సభ్యుల ఆధ్వర్యంలో కొత్తగా ఏర్పడిన 'వైస్ మెన్ క్లబ్ ఆఫ్ నర్సాపురం' ను ఆవిష్కరించి క్లబ్ సభ్యులందరిచేత ప్రమాణ స్వీకారం చెయ్యించి క్లబ్ లోగో, బ్యాడ్జీలను బహుకరించారు. క్లబ్ అధ్యక్షులుగా రెవ. జోసెఫ్‌రాజు కొమానపల్లి, ఉపాధ్యక్షులుగా సోలమన్‌రాజు కరిణి, కార్యదర్శిగా రెవ.రత్నరాజు బి. బొందా, కోశాధికారిగా డేవిడ్ సందీప్ మరియు లయన్ దాసరి దేవరాజు, కె.జాషువా, బి.ఆనందరాజు, కె. ఉత్తమ్‌కుమార్, బి.లాజరస్, ఎం.జోగారావు, డా॥ నవోమి సురేఖా.కె, కమల్ జోస్లిన్. కె, దీప్తి.కె, బి. శ్యాంసన్‌రాజు మరియు కె.డేవిడ్ విజయకుమార్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా నియమితులయ్యారు.

ప్రపంచ వ్యాప్తంగా వివిధ మత విశ్వాసులు పరస్పర ప్రేమ, గౌరవములు ఒకరి పట్ల ఒకరు చూపుతూ వైయంసిఎ పట్ల ఉమ్మడి విశ్వాసము కలిగి సర్వ మానవాళికి మేలైన ప్రపంచాన్ని తమ ఉత్తమమైన సేవల ద్వారా అందించుటకు ప్రయత్నిస్తున్న అంతర్జాతీయ వైస్ మెన్ క్లబ్‌ల సహవాసంలో నర్సాపురం క్లబ్ చేరడం ఎంతో ఆనందకరమైన విషయమే కాక కుటుంబ సభ్యులు, స్నేహితులు మరియు శ్రేయోభిలాషులను క్లబ్ యొక్క సభ్యులుగా కలిగి ఉండడం,వారితో కలసి మెలసి క్లబ్ కార్యక్రమాలలో పాల్గొనుట ఎంతో స్ఫూర్తి దాయక మైన ప్రత్యేకతని అధ్యక్షులు రెవ.కె.జోసెఫ్‌రాజు చెప్పారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు రెవ. ప్రతాప్ సిన్హా కొమానపల్లి హాజరయ్యారు. వీరు ఉత్తమ వైజ్ మెన్ అధ్యక్షుడుగా ఇటీవల అవార్డు పొందిన సందర్భంగా ఈ కార్యక్రమంలో వీరిని ప్రత్యేక రీతిలో ఘనంగా సన్మానించి మెమొంటోను రీజియన్ డైరెక్టర్ ద్వారా అందజేసారు. ప్రత్యేక ఆహ్వానితులుగా చర్చ్ ఆఫ్ క్రైస్ట్ డైరెక్టర్ మేడిది జాన్సన్ (భీమవరం), వైయంసిఏ సబ్ రీజియన్ చైర్మన్ రెవ.జి. జ్యోతిఆనంద్(తాడేపల్లిగూడెం),పాస్టర్స్ ఫెలోషిప్ నాయకులు రెవ.యంజే ప్రేమ్ కుమార్(తణుకు) హాజరయ్యారు.

చక్కటి క్రమశిక్షణతో స్ఫూర్తిదాయకంగా జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులకు 'హెర్మోన్ లివింగ్ వాటర్ మినిస్ట్రీస్' డైరెక్టర్ శ్రీమతి రెవ. స్వర్ణ గీత జోసెఫ్ కొమానపల్లి ఆధ్వర్యంలో మంచి ఆతిధ్యం మరియు విందు ఏర్పాటు చేయబడింది.

"నీ మార్గములన్నిటిలో నిన్ను కాపాడుటకు ఆయన నిన్నుగూర్చి తన దూతలకు ఆజ్ఞాపించును" కీర్తన 91:11

## విదేశ యాన శుభాకాంక్షలు



పాస్టర్ రూబేన్, శ్రీమతి హెమీమా రూబేన్, కుమార్తె మెర్లిన్ హెక్సీ కుమారుడు మిఖాయేల్ హైగ్రీవ్

లండన్, దుబాయ్ దేశాల నుండి వచ్చిన ఆహ్వానం మేరకు 23 రోజులపాటు వాక్యపరిచర్య చేయుటకు మొట్టమొదటిసారి 2011 జూలై 19న వెళ్ళుచున్న మా ప్రియ దైవ సేవకులు పాస్టర్ యతిరాజం రూబేన్, శ్రీమతి హెమీమా రూబేన్ గార్లకు ఇవే మా శుభాభినందనలు.

రెవ. **యతిరాజం సూరిసామ్యేల్**
మరియు కుటుంబ సభ్యులు
'సిటీ ఆన్ ద హిల్ మినిస్ట్రీస్', నర్సాపురం

**ఎస్. కడలయ్య**
డిప్యూటి కలెక్టర్ (రిటైర్డ్),
గాంధీనగర్÷2, నర్సాపురం

**కె. కరుణాకర్** (బావ)
శ్రీమతి **కె. రేచల్ కరుణాకర్** (అక్క)
దిగమర్రు

ఆచార్య **ఆర్. ప్రేమానంద్**
ప్రిన్సిపల్ (రిటైర్డ్) : డిఎన్ఆర్ ప్రభుత్వ
బాలికల కళాశాల, పాలకొల్లు

**వై. జాన్ కుమార్**
శ్రీమతి **వై. నళిని జాన్ కుమార్**
న్యూ లైఫ్ మినిస్ట్రీస్, స్టేషన్‌పేట, నర్సాపురం

**ఎస్. పెర్సిపాల్**
సెక్రటరీ & కరెస్పాండెంట్,
జె. సికిలి స్కూల్ & కాలేజ్, నర్సాపురం

రెవ. **ఈద జాషువా,** M.Com., M.A., B.Th.,
శ్రీమతి **ఎలిజబెత్ జాషువా,** B.Th.,
ఎబండెంట్ లైఫ్ మినిస్ట్రీస్, నర్సాపురం

రెవ. **డి.ఎస్. రాజా**
ఆంధ్రా క్రిస్టియన్ చర్చ్
అంధేరి, ముంబయి

**ఎస్. మణిరత్నరాజ్,** B.Sc., M.A.,
శ్రీమతి **విజయ రూత్,** M.A.,
రూత్ ఒకేషనల్ జూనియర్ కాలేజి
స్టేషన్‌పేట, నర్సాపురం

పాస్టర్ **వి. బెన్నీ పాల్,** B.Com., B.Th.,
'ది పవర్ ఆఫ్ లివింగ్ గాడ్ మినిస్ట్రీస్
ఇంటర్నేషనల్', అబుదాబి
Working as a Gods servent in W.G.Dt.

బ్రదర్ **యం. జాన్‌సన్,** B.Th.,
శ్రీమతి **యం. పుష్పలత**
ఎల్డర్, జిడియం చర్చ్, పాలకొల్లు

బ్రదర్ **జి. జయబాబు**
అడ్వైజర్, జిడియం బేత్వగే చర్చ్
జిన్నూరు

బ్రదర్ **సిహెచ్ అశోక్,** అడ్వకేట్
శ్రీమతి **స్వర్ణ అశోక్**
నర్సాపురం

**నల్లిమిల్లి జోసెఫ్,**
అడ్వకేట్ & ఎక్స్ కౌన్సిలర్
గాంధీనగర్-1, నర్సాపురం

పాస్టర్ **జఫన్యా శాస్త్రి**
విశాఖపట్నం

**డా॥ జి. సుగుణరావు**
ఫౌండర్&చైర్మన్: 'గుడ్ న్యూస్ సోషల్
ఆర్గనైజేషన్' లక్ష్మణేశ్వరం, నర్సాపురం

పాస్టర్ **ఎదురుమొండి మోజెస్**
కోదాడ

**అడిదెల శరత్,** M.B.A.,
యూత్ కాంగ్రెస్ లీడర్,
స్టేషన్‌పేట, నర్సాపురం

**ఆబోతు సంసోను,** సంఘపెద్ద
శ్రీమతి **ఆబోతు సంతోషమ్మ**
గ్రేస్ నగర్, నర్సాపురం

**ఐ. జాన్ కెనడీ**
అడ్వకేట్
కొప్పర్రు, నర్సాపురం

**బీర వెంకట్రావు,** సంఘపెద్ద
శ్రీమతి **బీర మార్తమ్మ**
గ్రేస్ నగర్, నర్సాపురం

శ్రీమతి **కొణిదెల బేబి ఉమ,** సంఘపెద్ద
W/o. **కొణిదెల నిరీక్షణరావు**
రైల్వే క్వార్టర్స్, నర్సాపురం

**రావి నాగేశ్వరరావు,** సంఘపెద్ద
శ్రీమతి **రావి ఎస్తేరు**
గ్రేస్ నగర్, నర్సాపురం

శ్రీమతి **ఎలుమర్తి రత్నమ్మ,** సంఘపెద్ద
W/o. **ఎలుమర్తి జాన్‌బాబు**
గ్రేస్ నగర్, నర్సాపురం

శ్రీమతి **రేపూడి కమలమ్మ,** సంఘపెద్ద
W/o. **రేపూడి ఏసు**
రైల్వే క్వార్టర్స్, నర్సాపురం

శ్రీమతి **సమ్మెటపోగు కుమారి** సంఘపెద్ద
W/o. **సమ్మెటపోగు ఐజయ**
గ్రేస్ నగర్, నర్సాపురం

**ముప్పాతిక ఫిలిప్,** సంఘపెద్ద
శ్రీమతి **ముప్పాతిక మేరి ఫిలిప్**
స్టేషన్‌పేట, నర్సాపురం

శ్రీమతి **బళ్ళ సుజ్ఞానమ్మ,** సంఘపెద్ద
W/o. **బళ్ళ డేవిడ్**
స్టేషన్‌పేట, నర్సాపురం

**హోలీ ఫెయిత్ చర్చ్ సేవకులు :**

పాస్టర్ **ఆదాము**
గొల్లవాని తిప్ప

పాస్టర్ **సామ్యేల్**
అంబాల చెర్వుగట్టు, కాజ

పాస్టర్ **యెహోషువా**
కైకలూరు

పాస్టర్ **విశ్వ శాంతి**
నెల్లూరు

పాస్టర్ **జాన్ మోజెస్**
చల్లపల్లి, కృష్ణా జిల్లా

పాస్టర్ **జాన్ సుదర్శనం**
మల్లవరం లంక

పాస్టర్ **సామ్యేల్,** రామచంద్రపురం

## రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు మిషన్ హైస్కూల్ విద్యార్థి ఎంపిక



విద్యార్థిని అభినందిస్తున్న కరెస్పాండెంట్ భాస్కరరావు, ప్రధానోపాధ్యాయుడు సామ్యేల్ బాబు, ఉపాధ్యాయులు స్టీవెన్‌సన్, డేనియల్

**నర్సాపురం** (ప॥గో॥ జిల్లా) : తాడేపల్లిగూడెం లోటస్ పబ్లిక్ స్కూల్‌లో ఇటీవల మూడు రోజుల పాటు నిర్వహించిన డివిజినల్ స్థాయి స్ఫూర్తి వైజ్ఞానిక ప్రదర్శనలో నర్సాపురం మిషన్ హైస్కూల్ విద్యార్థి ప్రదర్శించిన 'గాలిలో ప్రతిబింబం చూచుట' రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యిందని పాఠశాల సైన్స్ ఉపాధ్యాయుడు కెఎమ్మెస్ డేనియల్ తెలిపారు. 9వ తరగతి విద్యార్థి టి.కిరణ్ కుమార్, క్రాఫ్ట్ ఉపాధ్యాయుడు పీజీ స్టీవెన్సన్, సైన్స్ ఉపాధ్యాయుల సహకారంతో ఈ ప్రదర్శనను రూపొందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా స్కూల్ కరెస్పాండెంట్ ఎస్‌బి భాస్కరరావు, ప్రధానోపాధ్యాయుడు టి.సామ్యేల్‌బాబు, ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారని ఆయన తెలిపారు.

## జగన్మోహనరెడ్డిని కలిసి మద్దతు తెలిపిన ఎఐసీసీ బృందం

**మలికిపురం**(తూ॥గో॥జిల్లా) : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, కడప ఎంపీ వైయస్ జగన్మోహనరెడ్డిని 'ఆలిండియా క్రిస్టియన్స్ కౌన్సిల్' (ఎఐసీసీ) బృందం కలసి మద్దతు తెలిపింది. ఇటీవల హైదరాబాద్‌లో జగన్మోహనరెడ్డిని కలిసినట్టు ఎఐసీసీ రాష్ట్ర మీడియా కార్యదర్శి పాలపర్తి శేఖర్ తెలిపారు. దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితాలో చేర్చేందుకు కృషిచేయాలని విజ్ఞప్తి చేశామన్నారు. దానికి ఆయన సానుకూలంగా స్పందించారన్నారు.రాష్ట్ర క్రైస్తవుల సంక్షేమానికి దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి ఎంతగానో కృషి చేశారన్నారు. క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ ఏర్పాటుకు ఆయన కృషి మరువలేనిదన్నారు. జగన్మోహనరెడ్డిని కలిసి మద్దతు తెలిపిన వారిలో తనతో బాటు ఏఐసీసీ రాష్ట్ర అధ్యక్షుడు కాండ్రు ప్రభుకుమార్, ఉపాధ్యక్షుడు ఆళ్ళగడ్డ ప్రభాకర్, రాష్ట్ర కార్యదర్శి బాబి గాబ్రియేల్, రాజేంద్రప్రసాద్ ఉన్నారని శేఖర్ చెప్పారు.



హైదరాబాద్‌లో జగన్మోహనరెడ్డిని కలిసిన ఎఐసీసీ రాష్ట్ర మీడియా కార్యదర్శి పాలపర్తి శేఖర్, తదితరులు

## క్రైస్తవ్యం ముసుగులో గణీయంగా పెరుగుతున్న నేరాల సంఖ్య

### ఆందోళన చెందుతున్న విశ్వాసులు

***'నేను క్రిస్టియానిటీకి దగ్గరవుదామనుకుంటున్నాను. కాని, పాస్టర్లు, సమాజానికి నీతిని బోధించే దైవసేవకులే రోజుకో దారుణానికి ఒడిగడుతుంటే నా నిర్ణయాన్ని పునరాలోచించుకోవాలనిపిస్తోంది'. ఈ మాటలన్నది అన్యుడైన ఓ పోలీసు అధికారి. ఇటీవల రోజుకో దారుణం వరుసగా పత్రికల్లో రావడం అందులో నేరుగా పాస్టర్లే నేరానికి ఒడిగట్టడంతో అన్యుడైన ఆ పోలీసు అధికారి బాధతో అన్న మాటలివి.***

క్రైస్తవ్యం ముసుగులో పాపపు పనులు చేసేవారి సంఖ్య రోజురోజుకీ గణనీయంగా పెరుగుతోందని విశ్వాసులు ఆందోళన చెందుతున్నారు. దేవునికీ ప్రజలకు మధ్య వారధులుగా ఉండి సేవా పరిచర్య చేసే సేవకులు కొందరు అక్రమాలకు ఒడిగట్టడం దారుణమని వాపోతున్నారు. కొందరు పాస్టర్లు క్రైస్తవ్యం ముసుగులో నైతిక విలువలను తుంగలో తొక్కి యావత్ క్రైస్తవ లోకానికి కళంకం అంటిస్తున్నారు. ఇలాంటివారిని ఉపేక్షించకూడదని, క్రైస్తవ జనాంగం ముక్త కంఠంతో కోరుతోంది. మొన్న ఏలూరులోని హోరేబు చర్చి కాపరి ఆ చర్చికి వచ్చే మహిళతో అక్రమ సంబంధం కొనసాగించి అక్కడి విశ్వాసుల ఆగ్రహానికి గురయ్యాడు. నిన్న గుంటూరు సమీపంలో లూథరన్ సంఘకాపరి 14 ఏళ్ళ బాలికపై అత్యాచారం చేసి, ఆపై హత్యాయత్నం చేసి పరారయ్యాడు. నేడు జంగారెడ్డిగూడెంలో జాషువా అనే సేవకుడు విలాసాలకు అలవాటుపడి ధన వ్యామోహంతో మహిళను మోసగించి ఆమె విలువైన నగలను తస్కరించి పోలీసులకు చిక్కాడు. ఇలా వరుస సంఘటనలతో యావత్ క్రైస్తవ ప్రజలు సిగ్గుతో తలదించుకుంటున్నారు.

## 'క్రైస్తవ సమాజం' పత్రిక దగ్గరికి ఎందుకు వెళ్ళావు? ముందు నా దగ్గరకు రాలేదెందుకు? అందుకే మీ సమస్యను నేను పట్టించుకోలేదు

### ఓ స్వార్థ నాయకుని వెర్రి వాగుడు

కొంతం మందికి మెదడు ఎదగదు. పైకి మాత్రం ఎంతో హుందాగా కనబడతారు పెద్ద మనుషుల్లాగా. ఇటువంటి కురుచ బుద్ధి గల నాయకులు అక్కడక్కడా మనకు ఎదురౌతుంటారు. వీళ్ళు ప్రతి విషయాన్ని వంకరగానే ఆలోచిస్తుంటారు. మెదడు తక్కువ కదా. సరిగ్గా ఇలాంటి నాయకుడే పాపం ఖర్మకొద్దీ వాళ్ళకు దొరికాడు.

ఆ మధ్య ఇతర దేశంలో ఓ తెలుగు క్రైస్తవుడు నిష్కారణంగా అరెస్ట్ అయి జైలు కెళ్ళాడు. సంగతి తెలుసుకున్న 'క్రైస్తవ సమాజం' ఎడిటర్ ఆ విషయాన్ని పత్రిక ద్వారా పాఠకుల దృష్టికి తీసుకెళ్ళారు. ప్రాముఖ్యంగా క్రైస్తవ నాయకులు ఈ విషయంపై స్పందించి తగిన న్యాయం చేయకపోతారా అన్న ఆశతో...

రోజులు గడుస్తున్నా మన నాయకులు పట్టించుకోకపోయేసరికి ఒక నాయకుని సహాయం కోసం ఆ క్రైస్తవుడి బంధువులు వెళ్ళారు. అయితే ఆ నాయకుడు తనకు ఆ విషయంలో సహాయపడడం చేతగాదని చెప్పుకోకుండా 'మీరు ఆ క్రైస్తవ సమాజం' పత్రికలో ఈ విషయాన్ని ఎందకు ప్రచురించారు? అందుకే నేను ఈ విషయంలో మీకు సహాయం చెయ్యదలుచుకో లేదు. ముందుగా నా దగ్గరకొచ్చుంటే ఈ విషయంలో మీకు హెల్పు ఇరగదీసి ఉండేవాణ్ణి' అన్నాడట.

కష్టంలో ఉన్నవాడు ఆ కష్టం ఎలా తీరుతుందా అని ఆలోచిస్తాడు అవతల సహాయం చేసేది ఎవరన్నది కొంచెం కూడా ఆలోచించడు. ఆ కష్టాన్ని తీర్చగలరన్న నమ్మకం ఎవరెవరి మీద ఉంటుందో వారితో చెప్పుకుంటాడు. ఈ మాత్రం కూడా తెలియదు కాబోలు ఆ నాయకుడికి. పత్రికలో ప్రచురించిన తరువాత సహాయం చేస్తే ఆ ఘనత పత్రికకొచ్చేస్తుందేమోనన్న దుర్బుద్ధి, కురచ ఆలోచనలు వారి ముందు బయటపెట్టుకున్నాడు. అయితే పత్రికలో ప్రచురించగా అనేకులు నమ్మకంగా చేసిన ప్రార్థనలను దేవుడు ఆలకించాడు. ఆయన మాత్రం ఆ నాయకునిలా ఆలోచించ లేదు. ఆయన సమయంలో తన కార్యాన్ని ఆ సహోదరుని యెడల చేశాడు. ఇప్పుడు జైలు నుండి విడుదలై దేవుని కొరకు మరింత విశ్వాసంతో ముందుకు సాగుతున్నాడు.

ఈ సంఘటన వల్ల మనలో లోకస్తుల కన్నా దారుణమైన ఇలాంటి చెత్త ఆలోచనలు గల నాయకులున్నారని, వాళ్ళపై మనం ఆధారపడితే అధోగతేనని అర్థం చేసుకుని ఇలాంటి వారి యెడల మెలకువ కలిగి ఉండాలని 'క్రైస్తవ సమాజం' కోరుకుంటోంది.

## అయ్యా నాయకులారా! ఆదుకోండి

### దినదిన గండంగా బ్రతుకుతున్న ఓ దీన సేవకుని మనవి

*లయన్ జానీ రాయ్, ప్రత్యేక ప్రతినిధి, 'క్రైస్తవ సమాజం', రాజమండ్రి*

**వెలుగుబంద**(రాజానగరం మం., తూ॥ గో॥జిల్లా) : మట్టా సూర్యనారాయణ అలియాస్ మట్టా ఆంద్రేయ. పేరెక్కడో విన్నట్టుంది కదూ! ఎక్కడో కాదు ఈ ఏడాది ఏప్రిల్ చివరి వారంలో 'క్రైస్తవ సమాజం' పత్రికలోని ఆఖరి పేజీలో 'చెప్పి మరీ చర్చి తగులబెట్టారు' శీర్షికన ఫోటోలతో సహా వెలువడిన వార్తలోని బాధితుడే ఈ పాస్టర్ గారు. వెలుగుబంద గ్రామంలో భార్యా పిల్లలతో ఉంటూ 6 సెంట్ల స్థలంలో ఇల్లు, చర్చి కట్టుకుని సుమారు ఏడు సంవత్సరాలుగా ఇక్కడ సేవ చేస్తున్నాడు. అన్య కుటుంబాలకు చెందిన కొందరు ఈయన నిర్వహించే చర్చికి వస్తుండడంతో సహించలేని గ్రామంలోని కొందరు మతోన్మాదంతో పేట్రేగిపోయి. పాస్టర్‌ను బెదిరించడమే కాకుండా అన్న ప్రకారం చర్చ్‌ని, తగులబెట్టారు. ఏప్రిల్ 7వ తేది రాత్రి 9:30 గంటల ప్రాంతంలో ఈ దారుణం జరిగింది. చర్చిలో ఉన్న 25 వేల రూపాయిలు ఖరీదు చేసే మైక్‌సెట్, 10 కాటాల ధాన్యం, 12 వేల రూపాయిలు విలువ చేసే సిమ్మెంట్, రెండు సైకిళ్ళు, బీరువా మరియు ఇతర సామగ్రి కాలి బూడిదయ్యాయి. అనంతరం క్రైస్తవ నాయకుల ఘటనా స్థలానికి చేరుకుని స్వయంగా పరిస్థితిని చూసారు. ఘటనా స్థలాన్ని దర్శించినవారిలో ఏపీ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు రెవ. ప్రతాప్ సిన్హా కొమానపల్లి, ఉపాధ్యక్షులు రెవ. జూహాని హాలోనెన్, క్రైస్తవ నాయకులు రెవ.టి.ఆర్థర్‌ప్రసాద్, రాజమండ్రి వైయంసిఎ ప్రెసిడెంట్ కె. ప్రభాకరరావు, రెవ. శుభాకర శాస్త్రి, ఎఐసిసి యూత్ ప్రెసిడెంట్ బిహెచ్‌వి మూర్తి రాజు, కాకినాడ ఎఐసిసి నాయకులు డా॥ బెనర్జీ, పాస్టర్స్ ఫెలోషిప్ నాయకులు రెవ. మోజెస్ బాబు, రెవ. టాటా విక్టర్, రెవ. గిద్యోను ఇంకా ఎందరో ఉన్నారు.



భార్య, ఇద్దరు కుమార్తెలతో ఎటువంటి కాపుదల లేని ఇంటిలో పాస్టర్ ఆంద్రేయ

అయితే ఇంతమంది ఈ పాస్టర్‌గారి వెనక ఉన్నప్పటికీ గ్రామంలో ఇంకా ఆయన మీద దౌర్జన్యం, బెదిరింపులు ఆగలేదు. వయస్సు వచ్చిన ఇద్దరు ఆడపిల్లలతో ఏ విధమైన రక్షణ లేని కంపదడి లాంటి వాటితో నివాసాన్ని ఏర్పాటు చేసుకుని అనుక్షణం భయం నీడలో బ్రతుకుతున్నారు పాస్టర్ కుటుంబ సభ్యులు.

ఆ సంఘటన తర్వాత దర్శించిన నాయకులు తిరిగి ఆయన విషయం పట్టించుకోకపోవడంతో బెదిరింపులకు పాల్పడే వారికి మరింత లోకువ చిక్కింది. దాంతో ఎప్పుడేం జరుగుదుంతోనని బిక్కు బిక్కు మంటూ రోజులు గడుపుతున్నారు. సంఘానికి వచ్చే వారిలో ఈ పరిస్థితి గమనించిన అన్య కుటుంబాల వారు కూడా చర్చికి రావడం మానేసారు. దీంతో తీవ్ర ఆవేదనతో పాస్టర్ ఆంద్రేయ తన సేవను కొనసాగిస్తున్నారు. ఇప్పటికైనా నాయకులు పట్టించుకొని ఈ సమస్యకు శాస్వత పరిష్కారం చూపకపోతే రేపు జరగరానిదేదైనా జరిగితే పాస్టర్ కుటుంబం పూర్తిగా చితికిపోవడమే కాకుండా, క్రైస్తవ నాయకులపై పూర్తిగా విశ్వాసాన్ని ప్రజలు కోల్పోవలసి వస్తుంది. ఐక్య సంఘాలంటూ వారు చేసే హడావిడికి ఎవ్వరూ స్పందించని పరిస్థితి ఏర్పడుతుంది.

## ఇతర పత్రికలకు సేవలందించను

### విపిపిఎఫ్ సమావేశంలో కుండబద్దలు గొట్టిన రత్నం ఫ్రాన్సిస్

**విజయవాడ**(కృష్ణా జిల్లా) : ది విజయవాడ పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్ నెలవారి మీటింగ్ బాడవ పేట బ్రదర్ సామ్యేల్ ఎమ్. జాన్ ఆధ్వర్యంలో ఈ నెల 11 వ తేది ఉదయం 10 గంటలకు జరిగింది. కె. సాల్మన్ రాజు, రత్నం ఫ్రాన్సిస్ పాటలు పాడారు. రెవ. జయరావు కార్యమక్రమాన్ని నడిపించారు. ఫెలోషిప్‌కు వచ్చే సేవకులకు నెల విడిచి నెల ఒకటి చొప్పున కంజరి వాయిద్యాన్ని ఉచితంగా బహుకరిస్తానని 'క్రైస్తవ సమాజం' స్థానిక ప్రతినిధి రత్నం ఫ్రాన్సిస్ ప్రకటించి, ప్రారంభంగా ఒక కంజరిని బహూకరించారు. బ్రదర్ జి.శ్యాంబాబు వాక్యోపదేశం చేశారు. సుమారు 20 మంది సేవకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బ్రదర్ ఎమ్. జాన్ మాట్లాడుతూ వచ్చాం, తిన్నాం, పోయాం అన్న చందంగా ఫెలోషిప్‌లు తయారయ్యాయని, అలా కాకుండా సేవకుల సమస్యలు గుర్తించి వాటిని తీర్చే దిశగా కృషిచేయాలని, అవసరమైతే వాటి కొరుకు ఉద్యమించాలన్నారు. 'సువార్త వెలుగు' పత్రికకు ఇకమీదట సేవలందించనని, ఆ పత్రికకు తనకు ఇకమీదట ఏ విధమైన లావాదేవీలతో సంబంధం ఉండబోదని,ఇప్పటి వరకూ తను ఆ పత్రికకు ఏ విధమైన బాకీ పడలేదని ఆ పత్రిక ఎడిటర్ & పబ్లిషర్ సమక్షంలో సభా ముఖంగా తెలియజేశానని రెవ. రత్నం ఫ్రాన్సిస్ అన్నారు. ఇకమీదట ఏ పత్రికకు వార్తలందించనని, రచనలను మాత్రం ఒకటి అర పంపుతానని, 'క్రైస్తవ సమాజం' వంటి సీనియర్ పత్రికకు మాత్రమే తన సేవలందిస్తానని, ఎన్నో ఏళ్ళుగా ఆ పత్రికతో తనకు అనుబంధం ఉందని తేటపరచినట్లు ఆయన తెలిపారు. ఆదిమూలపు ప్రభుదాస్ ప్రార్థనాశీర్వాదాలతో కార్యక్రమం ముగిసింది. అనంతరం ప్రేమవిందు జరిగింది.

చేబ్రోలు ఆదాము, పి.అబ్రహాము, కె. రత్నకుమార్ తదితరులు సమావేశానికి హాజరైనవారిలో ఉన్నారు.


## కావలెను

**ఆయా జిల్లాల్లో, మండలాల్లో పనిచేయుటకు ప్రతినిధులు కావాలి. కనీస విద్యార్హత డిగ్రీ కలిగి ప్రాంతీయ క్రైస్తవ సమస్యలపై, సేవా వ్యవహారాలపై సమగ్ర అవగాహన ఉండి ఏ విధమైన శాఖా బేధాలు, విభేదాలు లేకుండా అందరితో ఐక్యంగా ఉంటూ ఎప్పటికప్పుడు తమ ప్రాంతంలో జరిగిన సంఘటనలను, సమగ్రసమాచారాన్ని 'క్రైస్తవ సమాజం'కు వ్రాసి పంపగల సామర్థ్యం, రచనాసక్తి గలవారు వెంటనే సంప్రదించండి.**

**99630 69484**


## అగ్ని బాధితులకు 'గుడ్‌న్యూస్' సంస్థ బియ్యం పంపిణీ

**లక్ష్మణేశ్వరం** (నర్సాపురం, ప॥గో॥జిల్లా) : లక్ష్మణేశ్వరం పంచాయితీ పరిధిలోని ముస్కేపాలెంలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయి నిరాశ్రయులైన కొప్పనాతి పుష్ప, కొప్పనాతి శ్రీరాములుకు చెందిన రెండు బాధిత కుటుంబాలకు జూన్ 22వ తేది బుధవారం 'గుడ్ న్యూస్ సోషల్ ఆర్గనైజేషన్' ఒక్కో కుటుంబానికి 25 కిలోల బియ్యం అందజేసింది. ఈ కార్యక్ర మంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డా॥ జి.సుగుణరావుతో బాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

**మీరు పత్రిక సంవత్సర చందా రెన్యువల్ చేశారా?**
**లేకుంటే వెంటనే రెన్యువల్ చెల్లించి పత్రిక ఆర్థిక ఇబ్బందుల్లో పడకుండా సహకరించండి. పత్రిక కేవలం మీరు చెల్లించే చందా మరియు ప్రకటనలపై వచ్చే సొమ్ముతో మాత్రమే నడిపించబడుతుందని మరువకండి.**

# క్రిస్టియన్ ఎడిటర్స్ అసోసియేషన్ సమావేశం

**రాజమండ్రి** (తూ॥గో॥జిల్లా) : క్రైస్తవ పత్రికలు దేవుని రాజ్యం కొరకు ప్రజలను సిద్ధపరిచే దిశగా పనిచేయాలని, సమాజంలో మార్పు తేవాలని క్రైస్తవ పత్రికల ఎడిటర్ల సమావేశం కోరింది. పత్రికల బ్యానర్ ఐటమ్స్ అందరూ కలిసి ప్రచురిస్తే పత్రికల ఐక్యత సమాజానికి తెలుస్తుందని అభిప్రాయపడింది. జూన్ 9వ తేదిన స్థానిక సెయింట్ పాల్స్ గ్రేస్ లూథరన్ చర్చిలో జరి


సమావేశంలో పాల్గొన్న వివిధ పత్రికల ఎడిటర్స్

గిన 'క్రిస్టియన్ ఎడిటర్స్ అసోసియేషన్' సమావేశంలో ఇంకా పలు విషయాలు చర్చించారు. అసోసియేషన్ రిజిస్ట్రేషన్ చేయుట, పత్రిక కాపీలను ప్రతి జిల్లా కలెక్టర్‌కు, ప్రభుత్వ అధికారులకు, క్రిస్టియన్ న్యూస్ పేపర్ ఎడిటర్లకు తప్పకుండా అందజేయాలని తీర్మానించారు. ప్రభుత్వం నుండి పత్రికలకు రావలసిన రాయితీల కొరకు అసోసియేషన్ కృషి చేస్తుందన్నారు. అసోసియేషన్ స్థాపించిన తరువాత ఇది రెండో సమావేశం. తదుపరి సమావేశం ఆగష్టు 23న విజయవాడలో జరుగుతుందని కమిటీ నిర్ణయించింది. అసోసియేషన్ ప్రెసిడెంట్ జాన్ పాల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశాన్ని, సెక్రటరీ పీజే ఇజ్రాయేల్ రాజు నడిపించారు.

# స్కాలర్‌షిప్ దరఖాస్తులకు గడువు జూలై 31

## వార్షికాదాయ పరిమితి లక్ష

## ఆన్‌లైన్‌లో దరఖాస్తు పూర్తిచేసే సౌకర్యం

## ఎపి స్టేట్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ వెల్లడి

పదవ తరగతిలోపు (ప్రీ మెట్రిక్), పదవ తరగతి అనంతరం (పోస్ట్ మెట్రిక్) చదివే క్రైస్తవ విద్యార్థినీ విద్యార్థులు ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ (ఎపీఎస్సె మ్మెఫ్సీ) ద్వారా ప్రభుత్వం అందించే స్కాలర్‌షిప్పులు మరియు ఫీజు రియంబర్స్‌మెంట్‌ల కొరకు దరఖాస్తులను జూలై 31వ తేదిలోపల ఆన్ లైన్ ద్వారా గాని, సంబంధిత కార్యాలయంలో గాని, సదరు విద్యార్థి చదివే విద్యా సంస్థ ద్వారా గాని అందజేయాలని ఎపీఎస్సెమ్మెఫ్సీ తెలిపింది. విద్యార్థి తల్లిదండ్రులు లేక సంరక్షకుల సంవత్సరాదాయం లక్షకు మించని వారు ఈ స్కాలర్‌షిప్పులు పొందేందుకు అర్హులని తెలిపింది.

**దరఖాస్తు చేసుకోవడానికి ఏమేమి సిద్ధం చేసుకోవాలి?**

- తహశీల్దారుచే ధృవపరచబడిన పేరెంట్స్/గార్డియన్స్ ఇన్‌కమ్ సర్టిఫికేట్
- పాఠశాలలో ఇచ్చే బోనఫైడ్ సర్టిఫికేట్
- విద్యార్థి పేరున ఉన్న బ్యాంక్ అకౌంట్ బుక్ అటెస్టెడ్ ఫోటో కాపీ
- విద్యార్థి ప్రమోట్ అయిన తరగతి యొక్క ప్రోగ్రెస్ రిపోర్ట్/మార్క్స్ లిస్ట్ అటెస్టెడ్ ఫోటో కాపీ
- కుల ధృవీకరణ పత్రము (బి.సి(సి))

ఇవన్నీ జతచేసి విద్యార్థి చదువుతున్న విద్యా సంస్థ ద్వారా జిల్లా శాఖకు తమ దరఖాస్తులను జూలై 31వ తేది లోగా అందజేయాలని తెలిపారు. ఆన్‌లైన్ అప్లికేషన్‌ల కొరకు : www.apsmfc.com

# మైనారిటీ విద్యార్థుల ఉన్నత చదువులకు కేంద్ర ప్రభుత్వ స్కాలర్‌షిప్

## కనీస మార్కులు 50 శాతం

## వార్షికాదాయం 2.5 లక్షలు ఉన్నవారంతా అర్హులే

తల్లిదండ్రులు లేదా సంరక్షకుని సంవత్సరాదాయం రెండు లక్షల యాభైవేల రూపాయిలకు మించకుండా ఉండి గడచిన విద్యా సంవత్సరం(ఇంటర్/గ్రాడ్యుయేషన్)లో కనీసం యాభై శాతం మార్కులతో ఉత్తీర్ణులైయున్న క్రైస్తవ విద్యార్థినీ విద్యార్థులు ఇంజనీరింగ్, మెడికల్ మరియు ప్రొఫెషనల్ కోర్సులలో ఉన్నత విద్యాభ్యాసం(గ్రాడ్యుయేషన్/పోస్ట్‌గ్రాడ్యుయేషన్) చేయుటకు ప్రోత్సాహకంగా 'మెరిట్ కమ్ మీన్స్' స్కాలర్‌షిప్‌ను కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్నది. హాస్టల్‌లో ఉండి చదివే విద్యార్థులకు ఏడాదికి రూ. 30,000/–, డేస్కాలర్స్‌కు రూ.25,000/–లు చొప్పున ఈ స్కాలర్‌షిప్పులు విద్యార్థి బ్యాంక్ అకౌంట్‌కు జమ అవుతుంది. కేటాయింపుల్లో బాలికలకు 30శాతం రిజర్వు చేయబడి ఉంటాయి. మన రాష్ట్రానికి చెందినవారైవుండి ఇతర రాష్ట్రాల్లో ఉన్నత చదువులకు వెళ్ళే వారికి కూడా ఇది వర్తిస్తుంది. భారత ప్రభుత్వంచే గుర్తించబడిన కళాశాలల్లో చదువుకునేవారికి కేటాయింపుల్లో ప్రాధాన్యత ఉంటుంది. ఈ స్కాలర్‌షిప్ పొందేవారు మరి ఏ ఇతర గవర్నమెంట్ స్కాలర్‌షిప్ పొందుతున్నవారై ఉండకూడదు. కన్వీనర్ కోటాలో సీటు పొందుకున్నవారు మాత్రమే కాకుండా ఇతర కోటాల్లో సీటు పొందుకున్నవారు కూడా ఈ స్కాలర్‌షిప్ కొరకు దరఖాస్తు చేసుకోవచ్చును. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునేవారు http://momascholarship.gov.in/minority_scholarship/ (or) www.apsmfc.com వెబ్‌సైట్‌ల ద్వారా చేసుకోవచ్చును. (లేదా) Dedicated Cell, Government of India Scholarships, 6th Floor, A.P.Haj House,Opp.Public Garden, Nam pally,Hyderabad అనే చిరునామాకు సంబంధిత విద్యా సంస్థ ద్వారా అందించాలి.

**ఈ స్కాలర్‌షిప్ దరఖాస్తు చేయుటకు కావలసినవి:**

1. స్థానిక తహశీల్దారుచే ధృవీకరించబడిన తల్లిదండ్రుల/సంరక్షకుల ఆదాయ పత్రం (ఇన్‌కమ్ సర్టిఫికేట్)
2. ప్రిన్స్‌పాల్‌చే అటెస్ట్ చేయబడిన ఎస్.ఎస్.సి లేదా తత్సమాన మార్కుల లిస్టు.
3. ప్రిన్స్‌పాల్‌చే అటెస్ట్ చేయబడిన గత సంవత్సర మార్కుల లిస్టు.
4. విద్యా సంస్థచే ఇయ్యబడిన బోనఫైడ్ సర్టిఫికెట్
5. రెసిడెన్స్ సర్టిఫికెట్ (తల్లిదండ్రుల రేషన్ కార్డు/ఓటరు గుర్తింపు కార్డు/కరెంటు బిల్లు/గ్యాస్ బిల్ లేదా స్థిర నివాసాన్ని ధృవపరిచే మరే ఇతర సర్టిఫికెట్ అయిన ప్పటికిని)
6. విద్యార్థి యొక్క బ్యాంక్ అకౌంట్ పాస్ బుక్ జిరాక్స్
7. ప్రిన్సిపల్‌చే అటెస్ట్ చేయబడిన ఫోటో
8. నాన్ జ్యూడిషియల్ స్టాంప్ పేపర్‌పై మైనారిటీ (క్రిస్టియన్) కమ్యూనిటీ డిక్లరేషన్–అఫిడవిట్.
9. ఫీజు వివరములు మరియు కట్టిన ఫీజు రశీదు జిరాక్స్ కాపీలు.

# ప్రప్రధమంగా పాస్టర్ రూబేన్ విదేశ ప్రయాణం

**నర్సాపురం** (ప॥గో॥జిల్లా) : లండన్‌లో 20 రోజులపాటు, దుబాయ్‌లో 3 రోజలు దేవుని పరిచర్యలో పాల్గొనే అవకాశం లభించిందని, జీవితంలో మొట్టమొదటి సారి విదేశాల్లో, అందునా దేవుని పరిచర్య నిమిత్తం వెళ్లడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తోందని స్థానిక స్టేషన్ పేటలోని 'హోలీ ఫెయిత్ చర్చ్' పాస్టర్ యతిరాజం రూబేన్ అన్నారు. తనతో బాటు తన సతీమణి హెమీమా రూబేన్‌కు కూడా ఆహ్వానం లభించిందని ఇరువురం ఈ నెల 19వ తేదిన బయలుదేరి లండన్ వెళతామని, అక్కడ 20 రోజులు వివిధ సంఘాలలో పరిచర్య చేసి, తిరుగు ప్రయాణంలో దుబాయ్‌లో 3 రోజులు పరిచర్యలో పాల్గొన్న అనంతరం స్వదేశానికి చేరుకుంటామన్నారు. తన పరిచర్య, ప్రయాణాల కోసం పాఠకులెల్లరు ప్రార్థించాలని ఆయన కోరారు.


పాస్టర్ రూబేన్, శ్రీమతి హెమీమా రూబేన్, కుమార్తె మెర్లిన్ హిక్కీ, కుమారుడు మిఖాయేల్ హైగ్రీవ్


దేవుని పిలుపు, సేవాభారము గల ప్రతివారికి సదవకాశము

**ACTS వేదాంత విద్య**

**ANTIOCH CENTER FOR THEOLOGICAL STUDIES**

ప్రభువు రాకడ సమీపముగా ఉన్న ఈ అంత్య దినాలలో నశించుచున్న ఆత్మలను క్రీస్తులోనికి నడిపించాలని బాధ్యత, భారము మరియు సేవార్థమైన దేవుని పిలుపు కలిగిన కాపరులకు సంఘ పెద్దలకు విశ్వాసులకు గొప్ప సదవకాశము.

'యాక్ట్స్' వేదాంత విద్యా సెంటర్ ద్వారా ఆరోగ్యకరమైన సత్య సువార్త జ్ఞానము తెలుగు, ఇంగ్లీష్ భాషలలో అందించబడును.

కోర్సు ముగించినవారికి అంతర్జాతీయ గుర్తింపు పొందిన అమెరికా కాలేజి సర్టిఫికెట్ ప్రధానము చేయబడును.

**కోర్సు వివరములు**

C.Th - సర్టిఫికెట్ ఆఫ్ థియోలజి | B.Th - బ్యాచులర్ ఆఫ్ థియోలజి
B.Min - బ్యాచులర్ ఇన్ మినిస్ట్రీస్ | M.Div - మాస్టర్ ఇన్ డివినిటి
M.Th - మాస్టర్ ఇన్ థియోలజి | M.Min - మాస్టర్ ఇన్ మినిస్ట్రీస్

త్వరలో ప్రారంభించబడు కోర్సులు

D.Min - డాక్టర్ ఇన్ మినిస్ట్రీస్ | Ph. D - డాక్టర్ ఇన్ ఫిలసఫి

**ప్రత్యేకతలు:** ■ దేశ, విదేశములలోని ఉత్తమమైన ఆరోగ్యకరమైన బైబిల్ తర్ఫీదు పొంది, సేవాను భవము కలిగిన మరియు ప్రభువు పరిచర్యాభివృద్ధికై అనేకులను సిద్ధపరచాలని భారము కలిగిన అధ్యాపక బృందము. ■ చక్కటి ఆహ్లాదకరమైన A.C క్లాసు రూమ్, ప్రొజక్టర్ సహాయంతో బోధన ■ వేదాంత విద్యతోబాటు మరి కొన్ని ప్రత్యేక కోర్సులు నేర్పబడును. ■ ఉద్యోగస్తులకు, సెలవు దినములలో క్లాసులు జరుపబడును. ■ ఈ సదవకాశమును అందరు సద్వినియోగపరచుకోగలరు.

రెగ్యులర్ మరియు కరెస్పాండెన్స్ కోర్సులు కలవు. అప్లికేషన్ కొరకు రూ.100/-లు యం.ఓ/డి.డి ద్వారా చెల్లించండి.

వివరములకు మరియు అప్లికేషన్స్ కొరకు సంప్రదించండి :

Registrar, ACTS, #49A, 39-27-34/1, Marripalem, NH5, Visakhapatnam-18, Cell : 9959385657/9493615607


## 'క్రైస్తవ సమాజం'లో ప్రకటన రేట్లు

| Single Color | | Multi Color | |
|---|---|---|---|
| Ear Pannel | 500/- | Ear Pannel | 1,000/- |
| Full Page | 5,000/- | Full Page | 12,000/- |
| Half Page | 2,500/- | Half Page | 6,000/- |
| Quater Page | 1,250/- | Quater Page | 3,000/- |
| Colmn. Cm. | 30/- | Colmn. Cm. | 70/- |
| 50% Extra on basic rate for Front Page Ads. | | 50% Extra on basic rate for Front Page Ads. | |
| 25% Extra on basic rate for Back Page Ads. | | 25% Extra on basic rate for Back Page Ads. | |

For more details contact: Our Area Co-ordinator (or)
Regd. office: **Christhava Samajam**,11-6-26/1
Gandhinagar-2, **Narsapur-534 275**, W. G. dt., A. P
Mobile: **9963069484**, E-mail: csamajam@gmail.com




- ప॥గో॥జిల్లా నర్సాపురం హోలెండ్ వార్ఫ బాలికల హాస్టల్ వ్యవస్థాపకురాలు కుమారి బిజేసీ టిలోస్లీ మృతితో తీరని దుఃఖంలో ఉన్న అనేక మంది ఆత్మీయుల ఓదార్పు కొరకు, హాస్టల్‌కు ఆమె లేని లోటును దేవుడు తీర్చునట్లు.
- ఆసుపత్రులు, విద్యాసంస్థలు, శరణాలయాలు, ముద్రణాలయాలు, రేడియో తదితరమైనవాటి ద్వారా జరుగుచున్న పరిచర్యల కొరకు.
- ఆచార్య ఆరార్కే మూర్తి సంపూర్ణ ఆరోగ్యం నిమిత్తం.
- ప॥గో॥జిల్లా దేవరపల్లి మండలం కృష్ణంపాలెం వాస్తవ్యులు గెద్దం శుభాకరరావు మృతితో తీవ్ర దుఃఖంలోవున్న భార్య రోజమ్మ మరియు కుటుంబ సభ్యుల ఓదార్పు, ఆదరణ కొరకు.
- ఏలూరు, విన్నవల్లివారిపేట ఐ.బి.ఎం వ్యవస్థాపకులు డాక్టర్ వి.దైవాభిమాని పరి పూర్ణ ఆరోగ్యం కొరకు.
- నర్సాపురం బేతనీ ఆలయంలో జూలై 3వ వారంలో జరగనున్న యూత్ బైబిల్ స్టడీ రిట్రీట్ కొరకు.
- విజయవాడ వాస్తవ్యులు రెవ. డా॥ జోసెఫ్ మోజెస్ చర్చికి దేవుడు స్థలం అనుగ్రహించునట్లు. ఆయన కుమార్తెకు మెడిసిన్ సీటు వచ్చునట్లు.
- విజయవాడలో అద్దె ఇళ్ళలో నివాసం ఉంటున్న అద్దె కట్టుకోలేని రెండు క్రైస్తవ కుటుంబాలకు ప్రభుత్వ పరంగా ఇచ్చే ఇళ్ళు మంజూరగునట్లు.
- విజయవాడ గుణదీప్(5సం॥లు) కు బాగా ఆకలి వేయునట్లును, జ్ఞాన వివేకాలతో వర్ధిల్లునట్లును ప్రార్థించండి.
- విజయవాడ వాసి గుడికందుల కమలకు సకాలంలో సుఖప్రసవంలో ఆరోగ్యవంతమైన బిడ్డ పుట్టాలని.
- ప॥గో॥జిల్లా నర్సాపురం మండలం వేములదీవిలో సేవచేస్తున్న దైవజనులు కొయ్యే యోసేపు గత కొన్ని రోజలుగా పెరాలసిస్‌తో బాధపడుతున్నారు. సంపూర్ణ స్వస్థత కొరకు.
- ప॥గో॥జిల్లా నర్సాపురం క్రిస్టియన్‌పేట వాస్తవ్యులు, ఆత్మదీపం(శుభవార్త టి.వి) వర్తమానికురాలు, సహో॥ చదలవాడ జ్ఞాన ప్రకాశ్ సతీమణి శ్రీమతి మేరీ జ్ఞానప్రకాశ్‌కు ఇటీవల సర్జరీ జరిగింది. సంపూర్ణ స్వస్థత కొరకు ప్రార్థించండి.
- ఆలిండియా క్రిస్టియన్స్ కౌన్సిల్ అధ్యక్షుడు కాండ్రు ప్రభుకుమార్ జూలై మొదటి వారంలో ఎడమకాలు ఆపరేషన్ జరిగింది. సంపూర్ణ స్వస్థత కొరకు.
- 'క్రైస్తవ సమాజం' పత్రికకు ఒక అత్యాధునిక ల్యాప్ టాప్ అత్యవసరం ప్రార్థించండి.
- రాష్ట్రంలో ఉన్న మన బైబిల్ కళాశాలల ద్వారా అనేక మంది దైవ సేవ కొరకు మంచి శిక్షణ పొందునట్లు.
- నిజామాబాద్‌కు చెందిన జ్యోతి కుమార్ పెరాలసిస్‌తో బాధపడుతున్నారు, సంపూర్ణ స్వస్థత కొరకు. వ్యాధి కారణంగా అస్థవ్యస్తమైన ఆయన కుటుంబం కొరకు, ఆర్థిక అవసరతల కొరకు ప్రార్థించండి.
- మన సంఘాలలో, సమాజంలో కొరవడిన ఐక్యత, శాంతి, సమాధానాలు తిరిగి నెలకొల్పబడి, నామకార్థ క్రైస్తవ్యం తొలగి దేవునికి మహిమకరమైన సంఘంగా, సమాజంగా అభివృద్ధి చెందునట్లును, ఐక్యంగా సువార్తను ప్రకటించి అనేకులను దేవుని కొరకు సంపాదించు వారుగా నిలుచునట్లును ప్రార్థన చేద్దాం.

# క్రైస్తవులకు ప్రతిరోజూ ప్రార్ధనా దినమే

## ప్రపంచ ప్రార్ధనా దినోత్సవ సభలో డాక్టర్ గోవాడ

## ఏలూరులో ఘనంగా జరిగిన ప్రపంచ ప్రార్ధనా దినం

**ఏలూరు**(ప॥గో॥జిల్లా) : ప్రార్ధనా దినోత్సవం పేరుతో ఈ ఒక్కరోజు ప్రార్ధన



'ప్రపంచ ప్రార్ధనా దినం'లో పాల్గొన్న వివిధ సంఘాల నాయకులు సభనుద్దేశించి మాట్లాడుతున్న బిషప్ గోవాడ (ఇన్‌సెట్‌లో)

చేసేవారిలా కాకుండా విశ్వాసి ప్రతి రోజూ భారం కలిగి ప్రార్థించే వానిగా ఉంటే పరిశుద్ధాత్మ దేవుడు గొప్ప కార్యాలు చేయటానికి ఇష్టపడతాడని చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా (సిఎస్ఐ) బిషప్ మోస్ట్ రైట్ రెవరెండ్ డాక్టర్ గోవాడ దైవాశీర్వాదం హితవుపలికారు. ఏలూరు నగరంలో పరిశుద్ధాత్మ దేవుడు ప్రవేశించాడని, అద్భుత కార్యాలు చేయడానికి ఆయన ఇష్టపడుతున్నారని చెప్పారు. 2011 ప్రపంచ ప్రార్ధనా దినోత్సవం సందర్భంగా జూన్ 12వ తేది ఆదివారం ఏలూరులో జరిగిన ప్రార్ధనా సమావేశానికి బిషప్ ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ఎక్కడ క్రైస్తవులపై హింస ఉంటుందో అక్కడ దేవుని రాజ్యం స్థాపించబడుతుందని, ఈ కడవరి దినాల్లో జీవిస్తున్న మనమంతా ఐక్యతతో కూడిన ప్రార్ధనలు చేయాలని విశ్వాసులకు పిలుపునిచ్చారు.

నగరంలో అన్ని సంఘాలకు చెందిన సేవకులు ఒకే త్రాటిపైకి వచ్చి ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం స్థానిక విశ్వాసులలో గొప్ప ఉజ్జీవాన్ని తెచ్చింది. తక్కువ వ్యవధిలో ఇన్ని ఏర్పాట్లు చేసి ఇంత ఘనంగా జరిగించటానికి పాటుపడిన నిర్వాహకులను అందరూ అభినందించారు. ప్రార్ధనా దినం ముందు రోజు వరకు దూరంగావున్న సేవకులు సైతం కార్యక్రమంలో హాజరై తమ తమ ఉనికిని చాటుకోవడం విశేషం.

గత ఏడాది ఇదే కార్యక్రమం బిషప్ గోవాడ ఆధ్వర్యంలో స్థానిక ఆర్సీయం కెథడ్రల్‌లో ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగింది. అదే ఉత్సాహంతో ఈ ఏడాది మన్నా చర్చి సహాయ సంఘ కాపరి ఎమ్. జ్యోతి రాజు ముందుకు వచ్చి సేవకులనందరిని సంప్రదించి వారి వారి సూచనలు, సలహాల మేరకు వారం రోజుల వ్యవధిలో నిర్వహించారు. ఏలూరు మన్నా చర్చి సీనియర్ సంఘకాపరి రెవరెండ్ ఎలీషారాజు ప్రార్ధనతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో తొలుత ఐసిఎం బిషప్ జాన్ ఎస్. డి. రాజు మాట్లాడుతూ ఐక్యత, సమాధానం, శాంతి ప్రతి వారిలో ఉండాలని, ఐక్యత కలిగివుంటే కలిగే ప్రయోజనాలనుగూర్చి వివరించారు. రోమన్ క్యాథలిక్ సంస్థ నుండి ప్రతినిధిగా హాజరైన సెయింట్ జోసెఫ్ డెంటల్ కాలేజీ సెక్రటరీ రెవ. ఫాదర్ బాల మాట్లాడుతూ ఈ ప్రార్ధనా దినోత్సవాన్ని నగరానికి పరిచయం చేసిన ఘనత బిషప్ గోవాడకే దక్కుతుందన్నారు.

పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పాల్ ఆశీర్వాదం మాట్లాడుతూ వారి అసోసియేషన్ సంఖ్యాబలం గూర్చి వివరించారు తప్ప ప్రపంచ ప్రార్ధనా దినం యొక్క అవస్యకత, విశిష్టతలను వివరించుటలో విఫలమయ్యారు. ఈస్ట్‌కోస్ట్ బైబిల్ కాలేజీ వ్యవస్థాప



'ప్రపంచ ప్రార్ధనా దినం'లో పాల్గొన్న వివిధ సంఘాల విశ్వాసులు

కులు, 'విన్ అవర్ నేటివ్స్' సంస్థ అధ్యక్షులు రెవరెండ్ పి.జీవన్‌కుమార్ అతిధులను సభకు పరిచయం చేసారు. సిటీ పాస్టర్స్ కౌన్సిల్ పక్షంగా ఎవరికి మాట్లాడే అవకాశం కల్పించకపోవడంతో వారంతా అసంతృప్తి చెందినట్లు తెలిసింది. 'యేసే పరిష్కారం' టి.వి.వర్తమానికులు బ్రదర్ కారుపాటి శాంతి సాగర్ మాట్లాడుతూ ప్రార్ధనలో ఉన్న శక్తి బలమైనదని, పౌలు శీలలు ప్రార్థించినపుడు జరిగిన సంఘటనను గుర్తుచేశారు. 'భారత దేశమా యేసుకే సొంతం....' అని ఆలపిస్తూ ఒక్కో రాష్ట్రానికి చెందిన మ్యాప్‌లు మన్నా చర్చి యూత్ చేతబట్టి ప్రదర్శించారు. ఆయా రాష్ట్రాల కోసం బిషప్ గోవాడ ప్రత్యేకంగా ప్రార్థించారు. సువార్త గాయకులు బ్రదర్ రవి కుమార్ ప్రత్యేక గీతాలు ఆలపించారు.

ఈ ప్రార్ధనా దినం సందర్భంగా సేవకులంతా డినామినేషన్లకు అతీతంగా ప్రయాసపడి దిగ్విజయం కావడానికి తోడ్పడ్డారు. ఈ సందర్భంగా వచ్చిన కానుకలను వచ్చే ఏడాది ప్రార్ధనా దినం నిర్వహణకు ఉపయోగించేలా ప్రత్యేక బ్యాంకు ఖాతా తెరిచి ఇద్దరు సేవకుల పేరుమీద డిపాజిట్ చేసి జమా ఖర్చుల వివారాలను అన్ని సంఘాలకు అందజేసేలా సమావేశం ఏర్పాటు చేసింది.

కర్మేలు మినిస్ట్రీస్ అధినేత రెవరెండ్ టి.ఎబినేజర్ శాస్త్రి సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వందన సమర్పణ లేకుండా కార్యక్రమం ముగియడంతో కొంత మంది ఇబ్బందిపడి విచారం వ్యక్తపరిచారు.

# అమ్మోన్స్ ప్రేయర్ టవర్ ప్రారంభించిన బ్రదర్ దేవరాజు

*బ్రదర్ రత్నం ఫ్రాన్సిస్, ప్రతినిధి, 'క్రైస్తవ సమాజం', విజయవాడ*

**విజయవాడ**(కృష్ణా జిల్లా) : ప్రార్ధన యొక్క ప్రాముఖ్యతను బాగా అర్ధం చేసుకోవడమే కాకుండా, భారంతో ప్రార్థించే జీవితాన్ని అలవరచుకున్న దైవజనుడు బ్రదర్ జి.దేవరాజు.



బ్రదర్ జి.దేవరాజు

'ప్రపంచ ప్రార్ధనా దినం' గురించి తెలుగు క్రైస్తవ సమాజానికి స్వచ్ఛందంగా పరిచయం చేసి, దేశం కోసం, ప్రపంచ క్రైస్తవుల కోసం మనం భారంతో ఎందుకు ప్రార్థించాలో విపులంగా తెలిపి అనేకులలో ప్రార్ధనా మంటను రగిలించిన ప్రార్ధనా యోధుడాయన. ఒక ప్రక్క అమ్మోన్స్ ప్రార్ధనా మందిరం బాధ్యతలు నిర్వహిస్తూ మరోప్రక్క సేవార్థమై అనేక ప్రాంతాలకు వెళ్ళి ప్రార్ధనా విజ్ఞాపనలకు, ఐక్యప్రార్ధనలకు విశ్వాసులను పురికొల్పే వాక్య సందేశాలను ఇస్తూ ముందుకు సాగుతున్న దైవజనులు దేవరాజు. కేదారీశ్వరీపేటలోని, లోటస్ ల్యాండ్ మార్కు వద్ద అమ్మోన్స్ ప్రార్ధనా మందిరం పైభాగంలో జూన్ 8వ తేదీ బుధవారం 'అమ్మోన్స్ ప్రేయర్ టవర్' ను ప్రారంభించారు. దైవజనులు బ్రదర్ ప్యాట్రిక్ జాషువా(చెన్నై) ప్రార్ధనాపూర్వకంగా ఈ టవర్‌ను ప్రారంభించారు.

ప్రభువు తనకిచ్చిన ప్రార్ధనా భారాన్ని బట్టి బాధ్యతగా ముందుకు కొనసాగించడానికి త్రికరణశుద్ధిగా ప్రయత్నిస్తానని, ప్రార్ధనలు చేయించుకోదలచినవారికి, ప్రార్ధన చేసుకునేవారికి, చేసుకోవాలనుకునే వారికి ఈ ప్రేయర్ టవర్ ద్వారాలు 24 గంటలు తెరిచే ఉంటాయని దేవరాజు తెలిపారు.

# ఘనంగా జరిగిన 'హోలీ మినిస్ట్రీస్' సువార్త సభలు మరియు మెడికల్ క్యాంప్

*లయన్ జానీ రాయ్, ప్రత్యేక ప్రతినిధి, రాజమండ్రి, తూ॥గో॥జిల్లా*

**గోకవరం** (తూ॥గో॥జిల్లా) : స్థానిక మండలం పెంటపల్లి గ్రామంలో పాస్టర్ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో 'హోలీ మినిస్ట్రీస్' (హెచ్ ఎమ్) వారు జూన్ 28, 29 తేదీలలో సువార్త సభలు మరియు మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సభలలో హెచ్‌ఎమ్ గౌరవ అధ్యక్షులు పాస్టర్ జాన్ నికోడేమస్ మరియు హెచ్‌ఎమ్ అధ్యక్షులు రెవ.యాకోబు వాక్యోపదేశం చేశారు. ఈ సభల రెండవ రోజు మధ్యాహ్నం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. డా॥ జి.వాణి (నర్సిపట్నం)చే ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఇదే రోజు రాత్రి సభలో 'హార్ట్ టు హార్ట్ మినిస్ట్రీస్' నేషనల్ డైరెక్టర్ రెవ. డా॥ ఎస్. జార్జ్‌బాబ్ పాస్టర్



రెవరెండ్ సర్టిఫికెట్‌ను నికోడెమస్‌కు అందజేస్తున్న జార్జ్‌బాబ్

జాన్ నికోడేమస్ ను రెవరెండ్‌గా అభిషేకించి సర్టిఫికెట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా జార్జ్‌బాబ్ మాట్లాడుతూ దేవుని సేవకులు చేస్తున్న సేవను ప్రోత్సహిస్తూ ఇలా గౌనవించడం, వారిని సన్మానించడం ఆశీర్వాదకరమనీ సంఘము మరియు గ్రామము కొరకు అనునిత్యం ప్రార్థించే సంఘకాపరిని సంఘం నిర్లక్ష్యం చేయరాదన్నారు. హెచ్‌ఎమ్ దేవుని నామ మహిమార్థమై అనేక కార్యక్రమాలు చేపట్టాలని ప్రార్థిస్తున్నానన్నారు. సభలో పాస్టర్ జాన్ రత్నం, పాస్టర్ ప్రేమ్ కుమార్, పాస్టర్ జి. సామ్యేల్, జాషువా, పాస్టర్ జివిన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు. 'హోలీ మినిస్ట్రీస్' ద్వారా ఇంకనూ అనేక సేవా కార్యక్రమాలు జరుగునట్లు ప్రార్ధన చేద్దాం.

# పశ్చాత్తాపంతో చేసే ప్రార్ధనలకు దేవుడు జవాబిస్తాడు

## విజయవాడలో విజయవంతంగా 'గ్లోబల్ డే ఆఫ్ ప్రేయర్'

**విజయవాడ** (కృష్ణా జిల్లా) : మన పాపాలను, మనం దేవునికి వ్యతిరేకంగా చేసిన పనులను దేవుని సన్నిధిలో ఒప్పుకొని, పశ్చాత్తాపంతో ప్రార్థిస్తే దేవుడు అట్టి ప్రార్ధనలకు జవాబనుగ్రహిస్తాడని బ్రదర్ జి. దేవరాజు అన్నారు. 'గ్లోబల్ డే ఆఫ్ ప్రేయర్' సందర్భంగా జూన్ 12వ తేదిన స్థానిక బిషప్ అజరయ్య స్కూల్ గ్రౌండ్స్‌లో జరిగిన ప్రార్ధనా సమావేశానికి విజయవాడ మరియు పరిసర ప్రాంతాల నుండి అనేక మంది దైవ సేవకులు హాజరయ్యారు. అమ్మోన్స్ ప్రార్ధనా మందిరం కాపరి బ్రదర్ జి. దేవరాజు నడిపింపులో జరిగిన ఈ సమావేశంలో దైవ జనులు రెవ.బాబూరావు, పాస్టర్ శ్రీనివాసరెడ్డి, సుధాకర్, జయకుమార్, నోయల్ సామ్యేల్, అబ్రహాం తదితరులతోబాటు అనేక మంది దైవజనులు ఐక్యంగా ప్రార్థించారు. దేశం కోసం, హింసించబడుచున్న క్రైస్తవ సంఘం కోసం ఎంతో భారంతో ప్రార్థించారు. సాతానుపై, చీకటి శక్తులపై విజయం కొరకు ప్రార్థించారు.

రెవ. డా॥ కె.జోసెఫ్ మోజెస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రెవ. ఫాదర్ చిన్నప్ప, ఫాదర్ డాన్‌బాస్కో వాక్య సందేశాలిచ్చారు. బిషప్ స్పర్జన్‌రాజు ప్రార్ధనాశీర్వాదంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## అనేక ప్రాంతాల్లో జరిగిన 'ప్రపంచ ప్రార్ధనా దినం'

ఆరాధన టివి ఛానల్, 'క్రైస్తవ సమాజం' పత్రిక తదితర ప్రచార సాధనాల ద్వారా ఇచ్చిన పిలుపు మేరకు 'ప్రపంచ ప్రార్ధనా దినం'లో రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌తో బాటు విశాఖ, తిరుపతి వంటి మహానగరాలలోను, అనేక పట్టణాల్లో కూడా 'ప్రపంచ ప్రార్ధనా దినం' రోజున అనేక మంది ప్రార్ధనల్లో పాల్గొన్నారు. విశ్వాసలు, దైవసేవకులు ఐక్యంగా ఉండి ప్రార్థించేందకు సహకరించే ఈ ప్రార్ధనా ఉద్యమం భవిష్యత్తులో అంతకంతకూ వర్ధిల్లి దేశంలోని సంఘం చుట్టా ప్రార్ధనా కంచె ఏర్పడునట్లు కృషి చేద్దాం.

# శ్రీకాకుళం జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్

# మండలాల కార్యవర్గ సభ్యుల సమావేశం

*లయన్ జానీ రాయ్, ప్రత్యేక ప్రతినిధి, 'క్రైస్తవ సమాజం'*

**శ్రీకాకుళం :** జిల్లా పాలకొండ మండలం ఎన్‌కే రాజపురం ఇండియా గాస్పెల్ మినిస్ట్రీ (ఇజియం) సెంటర్‌లో పాలకొండ మండల పాస్టర్స్ ప్రెసిడెంట్ రెవ. ఎస్. బర్నబాస్ ఆధ్వర్యంలో జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ రెవ. డా॥ డివిఎస్‌విఎస్ కుమార్ అధ్యక్షతన జూన్ 16వ తేది ఉదయం జరిగింది. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా మండల పాస్టర్స్ అసోసియేషన్‌ల ప్రెసిడెంట్ సెక్రటరీ ట్రెజరర్‌లు పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిధులుగా రెవ.డా॥ గోడి శామ్యేల్ హాజరై ప్రత్యేక వాక్య సందేశమిచ్చారు. కాపరి ముందుగా సంభవించేవాటిని దేవుని దర్శనంతో చూసేవాడును, దేవుని పక్షంగా మాట్లాడేవాడును అయి ఉండాలి. ప్రవచించి, హెచ్చరించాలి. అలాంటి కాపరి గుడ్డివాడైతే సంఘం దారితప్పి లోకంలో కలిసిపోతుంది. ప్రమాదంలో పడి నాశనమైతోతుందన్నారు.



డా॥ గోడిని సన్మానిస్తున్న డా॥ కుమార్, రెవ. బర్నబాస్ తదితరులు, సమావేశానికి హాజరైన జిల్లాలోని ఆయా మండలాల దైవ సేవకులు

జిల్లా అధ్యక్షులు డియస్‌విఎస్ కుమార్ మాట్లాడుతూ క్రైస్తవులమైన మనం ఎవరి జెండాబడితే వారి జెండా మోయకూడదని, క్రైస్తవులకు అండగా నిలిచే పార్టీల పక్షంగా నిలవాలని, డా॥ రాజశేఖరరెడ్డి మరణానంతరం కాంగ్రెస్ పార్టీ క్రైస్తవులకు ఆయన ప్రవేశపెట్టిన పథకాలను అందజేయడంలో విఫలమయ్యిందని, క్రైస్తవులకు అండగా నిలిచే ఏ పార్టీకైనా రాబోయే ఎన్నికల్లో అండగా నిలవాలన్నారు.

సభానంతరం గత నెల పెంటెకోస్టల్ మూవ్‌మెంట్ ఇన్ ఇండియా వారిచే గుంటూరులో అపోస్తలునిగా ప్రకటించగా ఆరోగ్యం సహకరించక ఆ కార్యక్రమానికి హాజరు కాలేకపోయిన రెవ.డా॥ గోడి శామ్యేల్‌ను శ్రీకాకుళం జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ వారు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డా॥ గోడి మాట్లాడుతూ అపోస్తలుడుగా నాకు ఇచ్చిన ఈ గౌరవానికి నేను కృతజ్ఞుడను, కానీ నాకు అపోస్తలుడుగా పిలిపించుకోవాలని లేదు నన్ను ఎప్పటిలాగే సంబోధించాలని కోరుకుంటున్నానన్నారు. కార్యక్రమంలో ఆదరణ కర్త మినిస్ట్రీస్ అధినేత రెవ. హైనీ ప్రసన్న కుమార్ సేవకులనుద్దేశించి శుభాకాంక్షలందజేశారు.

ఈ సమావేశంలో రెవ. బి.బర్నబాస్, రెవ. కృపానందం, రెవ.జీవన్, రెవ. రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రారంభమైన హెవెన్ టీవీ ప్రసారాలు

దేవుని మహా కృపనుబట్టి గత 26వ తేది నుండి ఏలూరు కేంద్రంగా నూతనంగా ఆవిర్భవించిన హెవెన్ టీవీ లోకల్ ఛానెల్ తన ప్రసారాలు ప్రారంభించినట్లు ఆ ఛానల్ వ్యవస్థాపకులు రెవ. డా॥ పవన్ కుమార్ 'క్రైస్తవ సమాజం'కు చెప్పారు. తొలుత ఈ ప్రసారాలను జిల్లాలోని ఏలూరు, చింతలపూడి, కొవ్వూరు, మొగల్తూరు మండలాల్లో లాంఛనంగా ప్రారంభించామన్నారు. టి.విలో వాక్యం చెప్పాలనే ఆసక్తి కలిగి, ఆర్థిక భారం తట్టుకోలేని ఎంతో మంది సేవకులకు అతి తక్కువ ఖర్చులతో హెవెన్ టీవీలో వాక్యం చెప్పే అవకాశాన్ని కల్పించామని ఆయన అన్నారు. ఇప్పటికే ప్రసారాలపై క్రైస్తవ విశ్వాసుల్లో మంచి స్పందన వచ్చిందన్నారు. ఎంతో భారం కల్గి నిర్వహిస్తున్న ఈ పరిచర్య నిమిత్తం సేవకులంతా ప్రార్థించి ప్రోత్సహించాలన్నారు. నేటి గ్రామ, పట్టణ సేవకులే అంతర్జాతీయ సువార్తికులు కావలన్న ధ్యేయంతో ఈ ఛానల్ నిర్వహిస్తున్నామని పవన్ కుమార్ చెప్పారు. టి.విలో వాక్యం చెప్పాలని, పాటలు పాడాలని అసక్తి గలవారు తమను సంప్రదించాలని 'క్రైస్తవ సమాజం' ద్వారా కోరారు.

